అమ్మను బాగా చూసుకుంటాం

తహసీల్దార్‌కు కుమారుల ష్యూరిటీ

అత్తిలి, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి):'ఇకపై మా అమ్మను కష్టపెట్టం. బాగా చూసుకుంటాం' అంటూ ఇద్దరు కుమారులు తహసీల్దార్‌కు ష్యూరిటీ బాండ్లు సమర్పించారు. అత్తిలి మండలం తిరుపతిపురం శివారు శివపురానికి చెందిన సర్రమ్మకు ఇద్దరు కుమారులు నాగేశ్వరరావు, సుబ్బారాయుడు. వృద్ధురాలైన తనను కుమారులు సరిగా చూడడం లేదని ఇటీవల ఆమె అత్తిలి పోలీసులకు ఫిర్యాదుచేసింది. ఎస్‌ఐ ప్రేమరాజు ఈ కేసును తహసిల్దార్ కోర్టులో దాఖలు చేశారు. తహసీల్దార్ దశిక వంశీ తల్లి, ఇద్దరు కుమారులను పిలిపించారు. 'ఆమెను ఎందుకు చూడడం లేదు. ఈ వయసులో తల్లిని కష్టపెట్టడం సరికాదు. ఆమె దైవంతో సమానం. మాతృదేవోభవ' అంటూ వారికి హితబోధ చేశారు. దీంతో కుమారులు ఇద్దరూ తమ తల్లి విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా చూసుకుంటామని చెప్పారు. అదే విషయాన్ని బాండ్లపై రాయించి ష్యూరిటీ తీసుకున్నారు.

భోజనం బాగుందా..

అన్న క్యాంటీన్‌పై అభిప్రాయ సేకరణ

భీమవరం టౌన్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): 'టిఫిన్ ఎలా ఉంది ? భోజనం రుచికరంగా ఉందా ? లేదా ? క్యాంటీన్ నిర్వహణ ఎలా ఉంది ?' అంటూ అన్న క్యాంటీన్‌లపై రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయ సేకరణ చేయనుంది. ఈ ఏడాది ఆగస్టు 16న జిల్లాలోని భీమవరంలో మూడు, తాడేపల్లిగూడెం రెండు, తణుకు, పాలకొల్లు, నరసాపురం పట్టణాల్లో ఒక్కొక్కటి చొప్పున ఈ క్యాంటీన్‌లను ఏర్పాటు చేశారు. ఇక్కడ టిఫిన్‌తోపాటు భోజనం పెడుతున్నారు. వీటిని మరింత మెరుగుపరిచేందుకు శుభ్రంగా, రుచిగా ఆహార పదార్థాలను అందించేందుకు ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు క్యాంటీన్‌ల వద్ద సచివాలయ అడ్మిన్, వార్డు ఎమినీటి ద్వారా టిఫిన్, భోజనం తిన్న వారి నుంచి అభిప్రాయాలను సేకరించి ప్రభుత్వానికి పంపిస్తారు.

ముగిసిన పింఛన్ల తనిఖీ

కాళ్ల, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): కాళ్ల మండలం ప్రాతాళ్ళమెరకలో చేపట్టిన పింఛన్ల తనిఖీ మంగళవారంతో ముగిసింది. ఆకివీడు, ఉండి మండలాలకు చెందిన 12 మంది మండలస్థాయి అధికారుల బృందాలు సచివాలయం పరిధిలోని ప్రాతాళ్ళమెరక, పల్లిపాలెం గ్రామాల్లో పర్యటించి వివిధ కేటగిరీల్లో పింఛన్లు అందుకుంటున్న 416 మందిలో 411ని ఆరా తీశారు. ఐదుగురు అందుబాటులో లేరు. ఈ రెండు గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా ద్వారా లబ్ధి పొందుతున్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఫిషర్‌మెన్ తదితర పింఛన్‌దారుల్లో అనర్హులు ఎవరూ లేరని తేల్చారు. అయితే కొందరు ఫిషర్‌మెన్, ఒంటరి మహిళలను నిర్ధారిస్తూ ఉండాల్సిన పత్రాలు లేనట్లుగా గుర్తించారు. ఇదే విషయాన్ని ప్రభుత్వానికి నివేదిస్తామని అధికారులు తెలిపారు.

ఇటు సార్వా.. అటు దాళ్వా


భీమవరం మండలంలో దాళ్వా నారుమడులు

- ఓ వైపు మాసూళ్లు.. మరోవైపు నారుమడులు
- వచ్చే నెల పదిలోపు నాట్లు వేసేలా రైతుల పరుగులు
- మరో అల్పపీడనంతో అన్నదాతల్లో గుబులు



భీమవరం రూరల్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి):వరుస వాయుగుండాలు, అల్పపీడనాలతో సాగు పనులకు ఆటంకాలు కలుగుతున్నాయి. అయినప్పటికీ రైతులు ఇటు సార్వా మాసుళ్లు, అటు దాళ్వా నారుమడుల పనులను ముమ్మరంగా చేస్తున్నారు. పది రోజుల క్రితం తుఫాన్‌తో సార్వా మాసూళ్ళు కొన్ని రోజులు నిలిచిపోయాయి. వారం రోజుల్లో 80 వేల ఎకరాలు మాసూళ్లు చేశారు. దీంతో జిల్లాలో లక్షా 95 వేల సార్వా పంటకు లక్షా 35 వేల ఎకరాల పంట మాసూళ్లయ్యింది. ఇంకా 59 వేల ఎకరాలు జరగాలి. వీటిని మరో నాలుగు రోజుల్లో పూర్తి చేసేలా రైతులు అడుగులు వేస్తున్నారు. మాసుళ్ళు జరుగుతుండగానే వచ్చే దాళ్వాకు నారుమడులు వేయడంపైన రైతులు దృష్టి పెట్టారు. దాళ్వా పంట రెండు లక్షల 25 వేల ఎకరాలకు గాను, పది వేల ఎకరాల వరకు నారుమడులు వేయాలి. ఇప్పటికీ వ్యవసాయ అధికారుల లెక్కలు ప్రకారం 256 ఎకరాల్లో నారుమడులు వేశారు. వారం రోజుల్లో నారుమడులు పూర్తి చేసే ఆలోచనలో రైతులు ఉన్నారు. వచ్చే నెల పదో తేదీలోపు నాట్లు వేయాలని అంచనా వేస్తున్నారు. ఆ విధంగా నారుమడులు పడితేనే దాళ్వా సక్రమంగా సాగి దిగుబడి బాగుంటుందని భావిస్తున్నారు. అల్పపీడన హెచ్చరికలతో ఆందోళన నెలకొంది.

అల్పపీడనంతో అప్రమత్తం : కలెక్టర్

ఆగ్నేయ బంగాళాఖాతంలో పశ్చిమ వాయవ్య దిశగా ఏర్పడిన అల్పపీడనం కారణంగా జిల్లాలో ఈ నెల 11, 12 తేదీల్లో వర్షాలు పడే అవకాశం ఉందని పరిస్థితులకు అనుగుణంగా వరి కోతలు, నూర్పులు చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి రైతులను కోరారు. రైతులకు టార్పాలిన్స్ లేకపోతే ఆర్ఎస్‌కెలకు తెలియజేయాలన్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ 4.10 లక్షల మెట్రిక్ టన్నులు లక్ష్యం కాగా, నేటి వరకు 2,51,356 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 38,712 మంది రైతుల వద్ద నుంచి కొనుగోలు చేశామన్నారు. వీరికి రూ.578 కోట్లు చెల్లించాల్సి ఉండగా, రూ.561 కోట్లు రైతులు ఖాతాలలో జమ చేశామన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా జిల్లా యంత్రాంగానికి తెలియజేయవచ్చు అన్నారు.

14న నీటి సంఘాల ఎన్నికలు

నేడు నోటిఫికేషన్ విడుదల

నరసాపురం/భీమవరం రూరల్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): సాగు నీటి సంఘాల ఎన్నికలకు రంగం సిద్ధమైంది ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడగా, ఈసారి ఎట్టి పరిస్థితుల్లో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి అనుగుణంగా ఏర్పాట్లను పూర్తిచేసింది. బుధవారం కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. డిస్ట్రిబ్యూటర్ కమిటీల వారీగా ఎన్నికలను ఇప్పటికే నియమించిన అధికారులు ప్రకటిస్తారు. 14న నీటి వినియోగదారుల సంఘాలకు, 17న డీసీలు(డిస్ట్రిబ్యూటరీ కమిటీలు) ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల తరువాత షెడ్యూల్ ప్రకారం ప్రాజెక్టు కమిటీ ఎన్నికలు జరగాలి. ప్రభుత్వం తేదీలను ప్రకటించలేదు. రెండు, మూడు రోజుల్లో ఆ కమిటీ ఎన్నికల తేదీలను ప్రకటించవచ్చునని ఇరిగేషన్ అధికారులు భావిస్తున్నారు. జిల్లాలో మొత్తం 114 నీటి సంఘాలు ఉన్నాయి. వీటి ఎన్నికలు సక్రమంగా జరిగేందుకు ప్రతి సంఘానికి ఒక అధికారిని నియమించింది. ఇందులో వ్యవసాయ, మండల పరిషత్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు ఉన్నారు. 14 డిస్ట్రిబ్యూటర్ కమిటీల ఎన్నికల నిర్వహణకు 14 మంది జిల్లా అధికారుల్ని నియమించారు. బుధవారం కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేయగానే ముందుగా మండలాల వారీగా డిస్ట్రిబ్యూటర్ కమిటీ ఎన్నికలను ప్రకటిస్తారు. 14న ఎన్నికలు సక్రమంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అదే రోజున టీసీ సభ్యులు సమావేశమై అధ్యక్షులు, ఉపాధ్యక్షులతోపాటు ఆరుగురు డైరెక్టర్లను ఎన్నుకుంటారు. ఇలా అధ్యక్షులుగా ఎన్నికైన వారు ఈ నెల 17న డీసీలను ఎన్నుకుంటారు. డిస్ట్రిబ్యూటర్ కమిటీలో కూడా ఒక అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఉంటారు. ఇలా ఎన్నికైన డీసీలు ప్రాజెక్టు కమిటీని ఎన్నుకుంటుంది. ఈ కమిటీలో ఆరుగురు సభ్యులు ఉంటారు. వారిలో ఒకరిని జిల్లా ప్రాజెక్టు కమిటీ చైర్మన్‌గా, మరొకరిని ఉపాధ్యక్షులుగా ఎన్నుకుంటారు. మిగిలిన నలుగురు డైరెక్టర్లుగా ఉంటారు.

మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దు : జేసీ

ఇరగవరం/పెనుమంట్ర/భీమవరం టౌన్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): వాతావరణ మార్పుల కారణంగా ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా మిల్లులకు తరలించాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి రైతులకు సూచించారు. ఇరగవరం మండలం కత్తవపాడు, కంతేరు, రేలంగి, ఇరగవరం, పెనుమంట్ర, వెలగలవారి పాలెం గ్రామాల్లో ఆయన మంగళవారం పర్యటించారు. కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని కాటా వేస్తున్న వడ్ల బస్తాలను పరిశీలించారు. దళారుల ద్వారా ధాన్యం అమ్ముకోవద్దని, ప్రభుత్వం అమలు చేసిన ధాన్యం కొను గోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన 48 గంటలలో డబ్బులు రైతు ఖాతాల్లో జమ చేస్తున్నట్టు తెలిపారు. భీమవరం జువ్వలపాలెం రోడ్డులో పువ్వుల దుకాణాలను జేసీ రాహుల్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఓ దుకాణంలో పువ్వులు అడగ్గా వ్యాపారి వాటిని క్యారీ బ్యాగులో వేసి ఇవ్వడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వాడకం నిషేధంలో ఉండగా కవర్లు ఎందుకు వాడుతున్నావని నిలదీశారు. ప్లాస్టిక్ వాడినా, అమ్మిన వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆరోగ్యంతో ఆటలా ?

- ఆయుర్వేదంలో అవకతవకలు
- నాణ్యత లేని, కాలం చెల్లిన మందుల అమ్మకాలు
- లైసెన్స్‌లు లేకుండానే నిర్వహణ
- అధికారుల పర్యవేక్షణ కరువు



6

పంచాయతీల్లో సేవలన్నీ ఆన్‌లైన్‌లో -6లో..


కబడ్డీ.. కబడ్డీ

అదరగొట్టిన దివ్యాంగులు

ఆటల పోటీల్లో సత్తా చాటారు

6

ఆంధ్రజ్యోతి

ఫుల్‌టైమ్/పార్ట్‌టైమ్ విలేకరులు కావలెను

1.ఏలూరు (స్టాఫర్), 2.జంగారెడ్డిగూడెం రూరల్, 3.చింతలపూడి రూరల్ 4.నూజివీడు రూరల్, 5.ఆగిరిపల్లి, 6.తాడేపల్లిగూడెం టౌన్, 7.వీరవాసరం, 8.తణుకు రూరల్

ప్రాంతాల్లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.

అభ్యర్థులు ఇంటర్ / డిగ్రీ చదివి వుండాలి.
తెలుగు భాషలో చక్కని పరిజ్ఞానం, సంఘటనలను వార్తగా మలచగలిగే నైపుణ్యం వుండాలి.
పైన పేర్కొన్న అర్హతలున్న అభ్యర్థులు
తేది 12-12-2024 (గురువారం)
ఆంధ్రజ్యోతి కార్యాలయంలో ఉదయం 10.00 గంటలకు జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూకు హాజరు కావలెను.

అడ్రస్: ఆంధ్రజ్యోతి కార్యాలయం
రాచర్ల రోడ్డు, అలంపురం,
తాడేపల్లిగూడెం. ఫోన్ : 08818 -280013

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,బౌరం క్యా పార్క్, జనరల్4/1,TTC,థానే బేలాపూర్ రోడ్,మహాపే,నవీ ముంబై-400710

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలంపాటను మేము వేలం వేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యల ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో ఏదైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

AP,AUCTION DATE:18.12.2024,SHRIRAM FINANCE LTD,DR NO:3-1-18, 1ST FLOOR, UPSTAIR OF RELIANCE MART, KOVELA STREET, NARASAPURAM-534275.

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
NRSPRPJ2406110001	ANDEY NAGA VENKATA SATYANARAYA NA	PNGDAPJ2406050001	PUTHINEEDI RUDRA ANJANEYULU
NRSPRPJ2406110002	ANDEY NAGA VENKATA SATYANARAYA NA	PNGDAPJ2406240002	NALLIMILLI VIJAYA RAJU
NRSPRPJ2406010001	VEERAVALLI PAVAN KUMAR	PNGDAPJ2406070001	PUTHINEEDI RUDRA ANJANEYULU
PNGDAPJ2406270002	PENAMAREDDY CH V V SATYANARAYA NA MURTHY	PNGDAPJ2406060002	PUTHINEEDI RUDRA ANJANEYULU
PNGDAPJ2406220004	VEMAVARAPU SIVA PRASAD		
PNGDAPJ2406030002	PUTHINEEDI RUDRA ANJANEYULU		

AUCTION DATE 18.12.2024,SHRIRAM FINANCE LTD,D NO .2-5-5,I ST FLOOR,GANESH COMPLEX,OPP CANARA BANK,K N ROAD ,TADEPALLIGUDEM-534101.

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
TDPLMPJ2406130001	N RAVI TEJA PATAGOLUSULA	TDPLMPJ2406080002	PINNINTI MURALI KRISHNA YADAV
TDPLMPJ2406210001	PINNINTI MURALI KRISHNA YADAV	TDPLMPJ2406130003	KANKIPATI GANGAJALAM
		TANUKPJ2405060001	THOTA SRINIVAS AYYANNA
TDPLMPJ2406190002	VANGURI YESU	TANUKPJ2406280001	CHINNI VENKATESWARULU

AUCTION DATE18.12.2024,SHRIRAM FINANCE LTD,D NO.3-1-168,1ST FLOOR, MANIKANTA COMPLEX, OPP:RATNAM LODGE, NEAR:AJANTA CANTEEN,P P ROAD, BHIMAVARAM-534202.

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
AKIVDPJ2406270001	BODDU SATYANANDAM		

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి,ఆసక్తిగల కొనుగోలుదారుడు **శ్రీ డి.రఘు రామరాజు**, **శ్రీ వై.ఆర్.వి.ఎస్.ఫణి కుమార్** ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 09.12.2024 — అధీకృత అధికారి
స్థలం: రాజమండ్రి — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రగతి వైపు పశ్చిమ

నేటి నుంచి సీఎంతో రెండు రోజులపాటు కలెక్టర్ల కాన్ఫరెన్స్

- ఇప్పటికే వివిధ శాఖల్లో పురోగతి సూచికలు అందజేత
- వెనుకబడిన వాటన్నింటిలోనూ తగు విధంగా గుర్తింపు
- ఏం చేయాలో, ఎలా చేయాలో సీఎం దిశ, నిర్దేశం
- సమావేశానికి హాజరవుతున్న కలెక్టర్ నాగరాణి



భీమవరం టౌన్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వివిధ పథకాల్లో పురోగతి, అమలు, మిగతా అంశాలపై కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దిశా నిర్దేశం చేయబోతున్నారు. బుధ, గురువారాల్లో జరిగే కలెక్టర్ల కాన్ఫరెన్స్ దీనికి వేదిక కానుంది. ఇప్పటిదాకా ప్రభుత్వ ప్రాధాన్యతలు, వివిధ పథకాల అమలు, వాటి పురోగతి స్పష్టమైన సూచికలపైనా కలెక్టర్లతో రెండు రోజులపాటు చర్చించడమే కాకుండా ఆ మేరకు త్వరితగతిన ఫలితాలు ప్రజలు సంతృప్తిపడే విధంగా చూసే బాధ్యతను వారికి అప్పచెప్పనున్నారు. ఈ క్రమంలో వివిధ శాఖల వారీగా అనేక సూచికలను కలెక్టర్లకు అందిస్తున్నారు. ఏ ఏ శాఖలో ఎంతెంత పురోగతి, మరెంత మేర వెనుకబడ్డారో సూచికల్లో స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్న చర్యల్లో వాటి సారాంశం, ఫలితాలపైన తగిన నివేదికలో పొందుపరిచారు.

జిల్లాలో ఇదీ ప్రగతి

- జిల్లాలో 122 సహకార సంఘాల్లో కంప్యూటరీకరణకు చర్యలు చేపట్టగా 117 చోట్ల పూర్తి చేశారు. ఐదు సొసైటీల్లో చేయాలి.
- పల్లె పండుగ రోడ్ల అభివృద్ధికి 896 పనులను ప్రతిపాదించగా 758 పనులు మంజూరుచేశారు. 16 పనులు పూర్తయ్యాయి.
- జిల్లాలో ఆధార్ లేని చిన్న పిల్లలు 25,423 మంది ఉండగా 3,048 ఎన్‌రోల్ చేశారు. 22,375 మంది పెండింగ్‌లో ఉన్నారు.
- జిల్లాలో నాలుగు వేల297 కుక్కలకు బర్త్ కంట్రోల్ ఆపరేషన్ చేయాల్సి ఉండగా 432 కుక్కలకు పూర్తిచేసారు. 3 వేల 865 కుక్కలకు నిర్వహించాలి.
- అన్న క్యాంటీన్‌లకు సంబంధించి జిల్లాలో తొమ్మిది మంజూరుకాగా మరో రెండు క్యాంటిన్‌లు ప్రతిపాదనలో ఉన్నాయి.
- రోడ్ల రిపేర్లకు సంబంధించి 908 పనులు ప్రతిపాదించగా 278 పూర్తయ్యాయి. 630 రోడ్ల పనులు జరుగుతున్నాయి.
- మెప్మాకు సంబంధించి తొమ్మిది వేల 486 గ్రూపులు ఉండగా లక్షా 79 మంది సభ్యులు ఉన్నారు. లక్ష వరకు ఆదాయం సంపాదిస్తున్న వారు 34 వేల 879 మంది.
- ఏపీ టిడ్కో ఇళ్లు 20,784. వీటిలో 12,464 పూర్తి కాగా, 10,970 మందికి రుణాలు మంజూరయ్యాయి. 8 వేల 448 లబ్ధిదారులకు అందించగా, ఐదు వేల 25 మంది నివసిస్తున్నారు.

నరసాపురం రైల్వే స్టేషన్‌కు కొత్త కళ


నిర్మాణంలో ఉన్న కొత్త భవనం

- రూ.25 కోట్లతో కొత్త భవనం
- చివరి దశలో నిర్మాణ పనులు

నరసాపురం, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): నరసాపురం రైల్వే స్టేషన్‌కు కొత్త కళ సంతరించుకోనుంది. కొవిడ్ తర్వాత స్టేషన్ రూపురేఖలే మారాయి. వచ్చే ఏడాదికి మరింత అభివృద్ధి చెందుతాయి. ప్రస్తుతం అమృత్ భారత్ కింద రూ.25 కోట్లతో కొత్త భవనాన్ని నిర్మిస్తున్నారు. ఈ పనులు చివరి దశకు చేరాయి. మార్చి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కొత్త భవనం ప్రారంభం కాగానే ప్రస్తుత భవనాన్ని తొలగిస్తారు. మూడు ప్లాట్ ఫారాలను కొత్త భవనం వరకు పొడిగిస్తారు. వీటికితోడు స్టేషన్‌లో ఫుట్‌పాత్ వంతెన, ఎక్సలేటర్, లిఫ్ట్ వంటి సదుపాయాలను కల్పించనున్నారు. కొత్త స్టేషన్ భవనం ప్రారంభం కాగానే ఈ పనులు చేపట్టనున్నారు. ఇప్పటికే వీటికి రైల్వే పచ్చజెండా ఊపింది. ప్రస్తుతం స్టేషన్‌లో మూడు ప్లాట్‌ఫారాలు ఉన్నాయి. కొవిడ్‌కు ముందు రెండు మాత్రమే ఉండేవి. విజయవాడ డబ్లింగ్ లైన్‌తో మూడో ప్లాట్‌ఫారం వచ్చింది. ఇప్పుడు కోటిపల్లి లైన్ పూర్తయితే నాలుగో ప్లాట్‌ఫారం వస్తుంది. విజయవాడ-విశాఖ మధ్య పెరిగిన ట్రాఫిక్ దృష్ట్యా వచ్చే ఏడాదికి ఈ పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పెండింగ్ పనులను శరవేగంగా చేస్తున్నారు. ఈ కొత్త లైన్ పనులు పూర్తయితే నరసాపురం జంక్షన్ గా మారనుంది. కోల్‌కతా, ఒడిశా, విశాఖ నుంచి వచ్చే చాలా రైళ్లను కోటిపల్లి, నరసాపురం మీదుగా మళ్లించాలన్నదే రైల్వే ఆలోచన. ఇదే జరిగితే నరసాపురం స్టేషన్ జిల్లాలోని అతిపెద్ద స్టేషన్‌గా మారబోతుంది. దానికి అనుగుణంగానే స్టేషన్‌లో పనులు చేపడుతున్నారు.

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
క్రెడిట్ రికవరీ మరియు మేనేజిమెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001.
ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in, ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు మరియు హామీదారుల పేర్లు : నం.1) శ్రీమతి బి. క్రిష్ణవేణి, భర్త వెంకట రమణ, డి.నం.20-15-65, S.P. స్ట్రీట్, భీమవరం, వెస్ట్ గోదావరి-534201. నం.2) శ్రీ వెంకట రమణ, తండ్రి బి. మాల్కొండయ్య, డి.నం.20-15-65, S.P. స్ట్రీట్, భీమవరం, వెస్ట్ గోదావరి-534201. నం.3) శ్రీ బి. సాయి తేజ, తండ్రి బి. వెంకట రమణ, డి.నం.20-15-65, S.P. స్ట్రీట్, భీమవరం, వెస్ట్ గోదావరి-534201. నం.4) శ్రీ B.S.L. పూజిత, తండ్రి వెంకట రమణ, డి.నం.20-15-65, S.P. స్ట్రీట్, భీమవరం, వెస్ట్ గోదావరి-534201. నం.5) శ్రీ పి.వి. నరసింహ రావు, తండ్రి సుబ్బా రావు, డి.నం.19-2-6/బి, వనపల్లివారి స్ట్రీట్, భీమవరం, వెస్ట్ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534201. నం.6) శ్రీ అద్దేపల్లి వెంకట సత్య మోహన రావు, తండ్రి క్రిష్ణమూర్తి, డి.నం. 1-114, జక్కారం కళ్ల, వెస్ట్ గోదావరి జిల్లా-534206. నం.7) శ్రీమతి మంద పార్వతి, భర్త నాగేశ్వర రావు, మున్సిపల్ ఆఫీస్ రోడ్, భీమవరం, వెస్ట్ గోదావరి-534201 వారి నుండి 23.12.2024 నుండి చార్జ్ చేయబడే తదుపరి వడ్డీ మరియు బ్యాంకుకు ఇతర బకాయి, ఇతర ఖర్చులతో కలుపుకొని 22.12.2024 నాటికి మొత్తము రూ.4,53,06,324/- (రూపాయలు నాలుగు కోట్ల యాభై మూడు లక్షల ఆరు వేల మూడు వందల ఇరవై నాలుగు మాత్రమే) రాబట్టుకొనుటకు SARFAESI చట్టం 2002 క్రింద సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) & 9 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖా పెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంక్‌కు తనఖా పెట్టబడిన స్థిరాస్తులు

షెడ్యూలు-A : (శ్రీ వెంకట రమణ తండ్రి బి.మాల్కొండయ్యకు చెందిన ఆస్తి)
i) స్థలం: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం సబ్ రిజిస్ట్రీ, భీమవరం మండలం, భీమవరం మునిసిపాలిటీ, వార్డ్ నం.35, డి.నం.1-12-38, ఆర్ఎస్ నం.65/1లోని 2,781.76 చ.గజాలు లేదా 2,326 చ.మీ.లు విస్తీర్ణం కలిగిన స్థలం మొత్తంలో 719.4 చ.గజాలు మొత్తంలో 67.1 చ.గజాలు లేదా 56.09 చ.మీటర్లు విస్తీర్ణం కలిగిన ఉమ్మడి అవిభాజ్య స్థలం. సరిహద్దులు: తూర్పు: కొంత విస్తీర్ణం అల్లూరి సుబ్బరాజు స్థలం మరియు కొంత విస్తీర్ణం పెన్మత్స జయరామరాజు స్థలం మరియు కొంత విస్తీర్ణం 33 అ.ల వెడల్పు రోడ్, దక్షిణం: పార్క్ స్థలం, పశ్చిమం: 40 అ.ల వెడల్పు రోడ్, ఉత్తరం: అల్లూరి రజనికి చెందిన ఫ్లాట్ నం.2 స్థలం. ii) ఫ్లాట్ : పై సదరు 2,781.76 చ.గజాలు స్థలంలో నిర్మించబడిన బహుళ అపార్ట్‌మెంట్ భవనం లోని 1వ అంతస్తులో 1,716 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఫ్లాట్ నం.202 కలిగిన మూడు బెడ్ రూమ్‌ల ఫ్లాట్. సరిహద్దులు: తూర్పు: కామన్ కారిడార్, దక్షిణం: ఖాళీ, పశ్చిమం: ఖాళీ, ఉత్తరం: ఖాళీ.

రిజర్వు ధర: రూ. 52,00,000/-
(రూపాయలు యాభై రెండు లక్షలు మాత్రమే)

షెడ్యూలు-B : (కుమారి బీఎస్ఎల్ పూజిత తండ్రి వెంకట రమణకు చెందిన ఆస్తి)
i) స్థలం: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం సబ్ రిజిస్ట్రీ, భీమవరం మండలం, భీమవరం మునిసిపాలిటీ, వార్డ్ నం.35, డి.నం.1-12-38, ఆర్ఎస్ నం.65/1లోని 2,781.76 చ.గజాలు లేదా 2,326 చ.మీ.లు విస్తీర్ణం కలిగిన స్థలం మొత్తంలో 719.4 చ.గజాలు మొత్తంలో 67.3 చ.గజాలు లేదా 56.26 చ.మీటర్లు విస్తీర్ణం కలిగిన ఉమ్మడి అవిభాజ్య స్థలం. సరిహద్దులు: తూర్పు: కొంత విస్తీర్ణం అల్లూరి సుబ్బరాజు స్థలం మరియు కొంత విస్తీర్ణం పెన్మత్స జయరామరాజు స్థలం మరియు కొంత విస్తీర్ణం 33 అ.ల వెడల్పు రోడ్, దక్షిణం: పార్క్ స్థలం, పశ్చిమం: 40 అ.ల వెడల్పు రోడ్, ఉత్తరం: అల్లూరి రజనికి చెందిన ఫ్లాట్ నం.2 స్థలం. ii) ఫ్లాట్ : పై సదరు 2,781.76 చ.గజాలు స్థలంలో నిర్మించబడిన బహుళ అపార్ట్‌మెంట్ భవనం లోని 3వ అంతస్తులో 1,722 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఫ్లాట్ నం.401 కలిగిన మూడు బెడ్ రూమ్‌ల ఫ్లాట్. సరిహద్దులు: తూర్పు: కామన్ కారిడార్, దక్షిణం: ఖాళీ, పశ్చిమం: ఖాళీ, ఉత్తరం: ఖాళీ.

రిజర్వు ధర: రూ. 52,00,000/-
(రూపాయలు యాభై రెండు లక్షలు మాత్రమే)

షెడ్యూలు-H : (శ్రీ అద్దేపల్లి వెంకట సత్య మోహన రావు తండ్రి కృష్ణ మూర్తికి చెందిన ఆస్తి)
పశ్చిమ గోదావరిజిల్లా, ఉండి సబ్ రిజిస్ట్రీ, కళ్లా మండలం, జక్కారం గ్రామ పంచాయతీ, జక్కారం గ్రామం, డి.నంబర్లు 1-123, 1-123/1 మరియు అసెస్‌మెంట్ నంబర్లు 123, 514 కలిగిన రెండు ఆర్‌సిసి టెర్రేస్ భవనాలతో 42.3 చ.గజాలు లేన్ మరియు ఆర్ఎస్ నం.135/2బి లో ఎ.0.22 సెంట్లు మొత్తంలో 369 చ.గజాలు విస్తీర్ణం కలిగిన స్థలం. సరిహద్దులు: తూర్పు: లేన్ మార్గం, పశ్చిమం: కరుమూరి రామచంద్రరావు స్థలం, దక్షిణం: మేడిది దావీదు స్థలం, ఉత్తరం: మెయిన్ రోడ్.

రిజర్వు ధర: రూ. 70,00,000/-
(రూపాయలు డెబ్బై లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
27-12-2024	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, భీమవరం శాఖ, శాంతి నివాస్, 17-2-50,రెస్ట్ హౌస్ రోడ్, భీమవరం -534201 టెలిఫోన్:08816-230280, సెల్:9397121831

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు : 1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన అవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, భీమవరం శాఖ, శాంతినివాస్, 17-2-50 రెస్ట్ హౌస్ రోడ్, భీమవరం -534201 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డి మాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ :08816-230280, సెల్:9397121831 లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్ టెండర్లు తెరువబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకోబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికేటును అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి.11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్డను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 25.10.2024 — అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287
టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

చెట్టు పేరు చెప్పగలరా..!



పెదమల్లం మాచేనమ్మ ఆలయం వద్ద **400 ఏళ్ల నాటి చెట్టు**

ఆచంట, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): పెదమల్లం మాచేనమ్మ ఆలయం వద్ద ఉన్న ఈ చెట్టు పేరు చెప్పగలరా.. మేం చెప్పగలం అంటూ ముందుకు వచ్చారా ఓడిపోతారు జాగ్రత్త. ఈ చెట్టు ఈనాటిది కాదండోయ్... సుమారు నాలుగు వందల సంవత్సరాల క్రితం నాటిది.. ఎవరిని అడిగినా దాని పేరు చెప్పలేకపోయారు. ఆ చెట్టు చూసి దానిపేరు కనుక్కోవాలని ఉందా..అయితే ఒకసారి ఆచంట మండలం పెదమల్లం మాచేనమ్మ ఆలయానికి వెళ్లాలి.. అక్కడ ఈ చెట్టు ఉంది. ప్రచారంలో ఉన్న ఈ చెట్టు కథేంటో తెలుసుకుందాం.. పెదమల్లం గ్రామానికి చెందిన మాచేనమ్మ భర్త తన శిష్యులతో పుణ్య క్షేత్రాలకు కాశీ వెళ్లాడు. కాశీ నుంచి వచ్చిన తరువాత అమ్మవారు చిన్న పాపతో ఉంటుంది. కాశీ నుంచి వచ్చిన భర్త అమ్మవారిని ఈ పాప ఎలా పుట్టిందని ప్రశ్నిస్తాడు. తన భర్త అనుమానిస్తున్నాడని తెలుసుకున్న అమ్మవారు.. తన పుట్టిల్లయిన పెదమల్లం గ్రామానికి భర్త తీసుకెళ్ళే సమయంలో వశిష్ట గోదావరి ఒడ్డున తన పాపతో భూదేవిని తనకు కొంత చోటు ఇస్తే భూమిలో కలిసిపోతానని తలుచకుని పాపతో సహా భూమిలోకి దిగిపోతుంది. అది గమనించిన భర్త అమ్మవారిని ఏ విధంగా రక్షించాలో తెలియక జుట్టుపట్టుకుని పైకి లాగగా భర్త చేతి లోకి అమ్మవారి జుట్టు వస్తుంది. ఈ జుట్టును పక్కకు విసిరేసి అతను వెళ్ళిపోగా తరువాత కొంత కాలానికి జుట్టు విసిరిన ప్రదేశం నుంచి కొన్ని వృక్షాలు మొలిచాయి. మొదట్లో అనేక వృక్షాలు ఉండగా ప్రస్తుతం ఒక వృక్షమే ఉంది. ఈ వృక్షమే అప్పటి నుంచి పేరులేని చెట్టుగా ఆలయం వద్ద ప్రసిద్ధి గాంచినట్టు చెబుతారు. ఆలయానికి వచ్చిన భక్తులు మాచేనమ్మని దర్శించుకుని తరువాత ఈ చెట్టుకు కూడా పూజలు చేసి మొక్కులు తీర్చుకుంటారు.

సత్తా చాటిన దివ్యాంగులు

విభిన్న ప్రతిభావంతులకు క్రీడాపోటీలు

భీమవరం అర్బన్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) :విభిన్న ప్రతిభావంతులు ప్రతిభ చాటారు.. ఆటల్లో వారు చూపించిన తెగువ ముందు వైకల్యం కూడా ఓడింది.. వివిధ క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని సత్తా చాటారు..అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా మంగళవారం భీమవరం డీఎన్ఆర్ కళాశాలలో క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీలను కలెక్టర్ చదలవాడ కలెక్టర్ ప్రారంభించారు. విభిన్న ప్రతిభావంతులు ఎవరికి తీసిపోరని క్రీడలతో పాటు చదువు చాలా ముఖ్యమని బాగా చదువుకుంటే ఆత్మస్థైర్యం పెరుగుతుందని వారి కాళ్లపై వారు నిలబడే స్థాయికి చేరుకుంటారని తెలిపారు. పలు అసోసియేషన్స్ అధ్యక్షుల విజ్ఞాపనల మేరకు మూడు నెలలకు ఒకసారి ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. మూడు చక్రాల రిక్షా రేస్, జావెలిన్ త్రో, షాట్ పుట్,పరుగు పందెం, షాట్ పుట్, క్రికెట్ వంటి క్రీడలను నిర్వహించారు. విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి.రామ్ కుమార్, ఎస్ఎస్ఏ పీవో శ్యాంసుందర్, చెరుకువాడ రంగసాయి, డీఎన్ఆర్ కళాశాల ప్రెసిడెంట్ జి.నరసింహరాజు, సెక్రటరీ గాదిరాజుబాబు తదితరులు పాల్గొన్నారు.



జెండా ఊపి పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్ నాగరాణి



కబడ్డీ..కబడ్డీ..





గురి చూసి విసిరారంటే..



రన్.. రన్.. పరుగుల రాణులు..



త్రో చేస్తే.. విజయం మాదే..







బాల్ వేస్తే ..బౌండరీ దాటిస్తా



జ్ఞానాన్ని పంచడమే
గీతా సారం
నేడు గీతా జయంతి

ఏలూరు కార్పొరేషన్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : పురాణాల ప్రకారం మార్గశిర మాసంలోని శుక్లపక్ష ఏకాదశి నాడు గీతా జయంతిని జరుపుకుంటాం. చంద్రమాన క్యాలెండర్ ప్రకారం ఈనెల 11వ తేదీన గీతా జయంతి. హిందువుల పవిత్ర గ్రంథం భగవద్గీత ఆవిర్భవించిన రోజుగా చెబుతారు. కురుక్షేత్ర సమరంలో శ్రీకృష్ణుడు అర్జునుడికి ఈరోజు గీత సందేశాన్ని ఇచ్చినట్టు పురాణాల ద్వారా తెలుస్తోంది.11వ తేదీ తెల్లవారు జామున 3.42 గంటల నుంచి ప్రారంభమై 12వ తేదీ ఉదయం 1.09 గంటల వరకు ఏకాదశి తిథి ఉంటుంది. ఈ తిథి ప్రకారమే గీతా జయంతిని జరుపు కుంటాం. ఈరోజున భగవద్గీత పఠించడం అత్యంత పుణ్యకార్యంగా పండితులు చెబుతున్నారు. కృష్ణ భగవానుని పూజించాలి.. పేదలకు ఆహారం, దుస్తులు దానం చేయాలి.ఈ రోజున ఓం నమో భగవతే వాసుదేవాయ అనే మంత్రాన్ని జపించడం ద్వారా శ్రీకృష్ణుని అనుగ్రహం సొంతమవుతుంది. తులసి మొక్క విష్ణువుకు అత్యంత ప్రీతికరమైనది. ఈరోజున తులసి మొక్కను పూజించి తులసీ దళాలను దేవునికి సమర్పించాలి. ఈరోజున ప్రతీఒక్కరూ గీతా జ్ఞానాన్ని ఇతరులకు తెలియ చేసేందుకు ప్రయత్నించినా భగవంతుని అనుగ్రహం కలుగుతుందని పురాణాల్లో చెప్పబడు తుంది. గీతా జయంతి రోజున మోక్షద ఏకాదశి అని కూడా అంటారు. ఏలూరు నగరానికి చెందిన ఆర్యవైశ్య నాయకుడు దివంగత పోలిశెట్టి గోవింద రావు 1958లో అగ్రహారంలో దాదాపు వెయ్యి గజాల స్థలంలో గీతా మందిరాన్ని నిర్మించి ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలకు ఉపయోగపడే ఏర్పాట్లు చేశారు.

ఆరోగ్యంతో ఆటలా ?



ఆయుర్వేదంలో అవకతవకలు
నాణ్యత లేని, కాలం చెల్లిన మందుల అమ్మకాలు
లైసెన్స్‌లు లేకుండానే నిర్వహణ
అధికారుల పర్యవేక్షణ కరువు

భీమవరం క్రైం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ఆయుర్వేదం ఒక ఔషధం, పూర్వకాలంలో ప్రజలకు ఎటువంటి రోగాలు వచ్చినా ఆకుపసర్లు, వేర్లు, ఆయుర్వేద మందులతోనే తగ్గించే వారు. హోమియో మందులు కూడా అప్పట్లో ప్రాచుర్యం పొందింది. ఇంగ్లిష్ మందులు రావడంతో ఆయుర్వేద మందుల వాడకం తగ్గిపోయింది. అయితే ఆయుర్వేద మందులు ఇటీవల కాలంలో కల్తీలకు గురవుతున్నాయి. నాణ్యత లేకుండా కాలం చెల్లిన మందులను కొందరు దుకాణదారులు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఎవరైనా అడిగితే ఆయుర్వేదం మందులకు ఎక్స్‌పైరీ డేట్ ఉండదని చెప్పి ప్రజల వద్ద సొమ్ము కొల్లగొడుతున్నారు. కొన్ని ఆయుర్వేద, హోమియో దుకాణాలు వారు లైసెన్స్ లేకుండా విక్రయాలు చేయడం గమనార్హం. అంతేకాకుండా షాపు యజమానులు, దుకాణాల్లో పనిచేసేవారే డాక్టర్లుగా చెలామణి అవుతూ రోగులు రోగం చెప్పగానే ఏదో ఒక మందు ఇచ్చే స్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఇలాంటి వాటిని గుర్తించి నియంత్రించాల్సిన 'ఆయుష్' పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



భీమవరంలో ఆయుర్వేద, హోమియో ఆస్పత్రులు

పశ్చిమ గోదావరి జిల్లాలో ఆరు ఆయుర్వేద ప్రైవేట్ దుకాణాలు ఉన్నాయి. అలాగే 12 మంది ప్రైవేట్ వైద్యులు ఉన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అయితే భీమవరం, పాలకొల్లు, జున్నూరు, వెంపలో వైద్యులు ఉన్నారు. ఆకివీడులో యూనాని వైద్యుడు, కాళ్లలో హోమియో వైద్యుడు ఉన్నారు. ఇవి ప్రభుత్వ లెక్కల్లో మాత్రమే..కానీ అనధికారికంగా ఎటువంటి లైసెన్స్ లేకుండా కొన్ని ఆయుర్వేద మందుల షాపులు నడుస్తున్నాయి. కొందరు హైదరాబాద్, చెన్నై వంటి ప్రాంతాల్లో ఉంటూ దుకాణాలు ఏర్పాటు చేసి ప్రైవేట్ వ్యక్తుల ద్వారా మందులు విక్రయిస్తున్నారు. దీంతో ప్రజలు ఏదో ఒక మందు వాడి అనారోగ్యం పాలై ఒళ్ళు గుల్ల చేసుకుంటున్నారు. అలాగే 140 మంది హోమియో వైద్యులు, 80 హోమియో ప్రైవేట్ దుకాణాలు కూడా జిల్లాలో ఉన్నాయి.

ఏడాదికోసారి రెన్యువల్ చెయ్యాలి

ఆయుర్వేదం, హోమియో దుకాణాల యజమానులు ఏడాదికి ఒకసారి రెన్యువల్ చేసుకోవాల్సి ఉంది. కొందరు దుకాణదారులు ముందుగా లైసెన్స్ పొందినప్పటికీ తరువాత రెన్యువల్ చేయకుండానే విక్రయాలు చేస్తున్నా అధికారులు అటువైపు అయినా కన్నెత్తి చూడకపోవడం విశేషం. కొందరు దుకాణదారులు మాత్రం లైసెన్స్ రెన్యువల్ కోసం వెళ్తే ఒకరోజు సమయంతోపాటుగా కొందరు అధికారులకు చేతులు తడపాల్సి వస్తుందన్న భావనతో ముందుకు వెళ్ళడం లేదు.

రాష్ట్రంలో ఒక్కరే డ్రగ్ ఇన్‌స్పెక్టర్

రాష్ట్రం మొత్తం మీద ఒక్కరే ఆయుర్వేదం దుకాణాలకు సంబంధించి డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ ఉండటంతో దుకాణదారులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. దుకాణాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ లేకపోవడంతో కాలం చెల్లిన, నాసిరకం మందులు విక్రయిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. లైసెన్స్ ఉందా లేదా ? ఏయే రకాల మందులు విక్రయిస్తున్నారు ? ఆయా కంపెనీలకు అనుమతులు ఉన్నాయా? వైద్యుల పర్యవేక్షణలో మందులు విక్రయిస్తున్నారా లేదా అని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సి ఉంది.

కొత్తగా ఎన్‌సీఐఎస్ఎం వ్యవస్థ

నూతనంగా వచ్చిన ఎన్‌డీఏ ప్రభుత్వం ఎన్‌సీఐఎస్ఎం (నేషనల్ కమిషన్ ఫర్ ఇండియన్ సిస్టమ్ మెడిషన్) అనే వ్యవస్థను త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రస్తుత రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ఆధ్వర్యంలో ఈ సిస్టమ్ ద్వారా పూర్తిస్థాయిలో దుకాణాలపై నిఘా ఉంచనున్నారు. అలాగే ప్రతి జిల్లాకు కూడా 'ఆయుష్' ద్వారా క్లినిక్‌లను ఏర్పాటు చేసి పూర్తిస్థాయి వైద్యం అందించనున్నారు. ప్రస్తుతం ఉన్న ఆయుర్వేద మందుల దుకాణాలు యజమానులు తమ లైసెన్స్ రెన్యువల్స్‌ను 3 లేదా 5 సంవత్సరాలకు పెంచాలని కోరనున్నట్లు సమాచారం.



పచ్చా పచ్చాని చెట్టు

ఆ దారిలో వెళుతున్న వారిని ఆ చెట్టు తనవైపు చూసేలా చేస్తోంది.. చెట్టంతా పసుపు రంగును పూసుకుని చూపరులను కట్టిపడేస్తున్నది. పక్కన ఉన్న చెట్లన్నీ పచ్చదనంతో దర్శనమిస్తుండగా ఈ చెట్టు మాత్రం పసుపురంగుతో ఉండటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. పందిరి మామిడిగూడెం కొండరెడ్డి గ్రామంలో రోడ్డుపక్కనే ఉన్న నిద్రమామిడి ఆకులన్నీ పసుపు రంగులోకి మారి కనువిందు చేస్తున్నాయి. ఇదే జాతికి చెందిన మరో చెట్టు పచ్చదనంతో ఉండటం విశేషం.

-బుట్టాయగూడెం



ఈ చిట్టి బొప్పాయి.. గట్టిదే..

ఈ చిట్టి బొప్పాయి చెట్టు చూసేందుకు చిన్నదిగా ఉన్నా... గట్టిదే. దాదాపు మూడున్నర అడుగుల ఎత్తులో ఉన్న ఈ చెట్టు కాయలతో కళకళలాడుతోంది. ద్వారకాతిరుమల వసంత్‌నగర్ కాలనీలో ఉన్న ఇది భూమికి అరడుగు ఎత్తునుంచే కాయలు కాస్తూ చూపరులను అబ్బురపరుస్తోంది. చెట్టు నిండా దాదాపు 30 పైబడి పెద్దపెద్ద కాయలతో చూపరుల దృష్టిని ఆకర్షిస్తోంది.

-ద్వారకాతిరుమల

ఆలోచింపచేసిన నిశ్శబ్దమా.. నీ ఖరీదెంత ?



నిశ్శబ్దమా..నీ ఖరీదెంత.. నాటికలో సన్నివేశం

(వీరవాసరం) భీమవరం టౌన్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : వీరవాసరం మండలం తోలేరులో జరుగుతున్న జాతీయస్థాయి నాటిక పోటీల్లో ప్రదర్శిస్తున్న నాటికలు ప్రేక్షకులను ఆలోచింప చేసేవిధంగా ఉన్నాయి. నేటి సమాజంలో జరుగుతున్న అసమానతలు, పడిపోతున్న విలువలు, కటుంబ కలహాలు ఇలా ప్రతీ అంశాన్ని కళ్ళకు కట్టినట్లుగా కళాకారులు చేస్తున్న ప్రదర్శన ఆకట్టుకుంటున్నాయి. నిశ్శబ్దమా..నీ ఖరీదెంత ? అనే నాటకం నేటి సమాజంలో జరుగుతున్న సంఘటలను యధాతథంగా చూపించారు. కుటుంబ వ్యవస్థను మెరుగుపరుద్దామని చట్టంలో కొన్ని మార్పులు చేస్తున్నారు. ఆ మార్పులు కారణంగా నిజంగా కష్టాలు అనుభవిస్తున్నావారికి న్యాయం జరుగుతోందో తెలియదుకానీ కొందరి తప్పుడు రిపోర్టులతో చట్టం ఏవిధంగా దుర్వినియోగం అవుతున్నాయో చూపించారు. చట్టంలో వచ్చిన మార్పు వల్ల కుటుంబ వ్యవస్థ ఎలా ఇబ్బందులు పడుతోందో చూపించారు. విశాఖపట్నంకు చెందిన తెలుగు తల్లి కళాసమితి ఈ నాటిక ప్రదర్శించారు. మాధవ్ కథను రచించగా చలసాని కృష్ణ ప్రసాద్ దర్శకత్వం వహించారు. తరువాత సద్గురు కళానియమం గుంటూరు వారిచే కమనీయం నాటకం కూడా ఆకట్టుకుంది. కళారూపాలు ప్రదర్శించే చోటికి ప్రేక్షకుడు వచ్చేలా చేయడం, సంఘటితమై సమ సమాజం ఆవిష్కరణల వైపు అడుగు వేయించడమే కమనీయం నాటకమని చూపించారు. మునిపల్లి విద్యాధర్ రచించిన ఈ నాటకానికి బసవరాజు జయశంకర్ దర్శకత్వం వహించారు.

శబరిమలకు ప్రత్యేక రైళ్లు



ఏలూరు క్రైం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : శబరిమలై యాత్రికులను దృష్టిలో పెట్టుకుని విజయవాడ డివిజన్ దక్షిణమధ్య రైల్వే అధికారులు ప్రత్యేక రైళ్ళను నడపనున్నారు. రైల్ నెంబర్ 07173 కాకినాడ పోర్టు - కొల్లాం బుధవారం రాత్రి 23.50 నిముషాలకు కాకినాడ పోర్టులో బయలుదేరనుంది. ఈనెల 11,18, 25 తేదీలలో నడపనున్నారు. శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు కొల్లాం చేరుకోనుంది. రైల్ నెంబర్ 07174 కొల్లాం - కాకినాడ పోర్టు శుక్రవారం రాత్రి 8.40 నిము షాలకు కొల్లాంలో బయలుదేరి శనివారం సాయంత్రం 4 గంటలకు కాకినాడ పోర్టుకు చేరుకోనుంది. ఈ రైలును ఈనెల 13, 20, 27 తేదీలలో నడపనున్నారు. కాకినాడ టౌన్, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి తదితర స్టేషన్లలో ఆగనున్నాయి.

రైళ్ల దారి మళ్ళింపు :

విజయవాడ దక్షిణమధ్య రైల్వే పరిధిలోని గన్నవరం - ముస్తాబాద్, చేబ్రోలు - బాదంపూడి స్టేషన్ల మధ్య ట్రాఫిక్ బ్లాక్‌ల నిర్వహణ నేపథ్యంలో రైళ్ళను దారి మళ్ళిస్తున్నట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. రైళ్ళు తాడేపల్లిగూడెం, ఏలూరు మీదుగా కాకుండా నిడదవోలు, భీమవరం టౌన్, గుడివాడ, విజయవాడ మీదుగా మళ్ళించనున్నట్లు తెలిపారు.

రైల్ నెంబర్ (12863) హౌరా- బెంగళూరు ఈనెల 11, 13, 14, 16, 17, 20, 21, 23, 24 తేదీలలో , (13351) ధన్‌బాగ్ - ఆల్పాజా 10, 16, 17, 20, 21,23, 24 తేదీలలో, (22837) హట్యాయ్ - ఎర్నాకుళం 16, 23 తేదీలలో , (12835) హట్యాయ్ -యర్నాకుళం 10, 17, 24 తేదీలలో , (12889) టాటానగర్ - బెంగళూరు ఈనెల 20వ తేదీ, (18637) హట్యాయ్ - బెంగళూరు ఈనెల 21వ తేదీ (11019) ముంబై - భువనేశ్వర్ ఈనెల 11, 13, 14, 25, 27, 28, 30 తేదీలలో, (17239) గుంటూరు- విశాఖపట్టణం ఈనెల 26, 29,31 తేదీలలో దారి మళ్లిస్తున్నట్టు తెలిపారు.





పురుషుల విజేత తూర్పుగోదావరి... మహిళల్లో ప్రథమస్థానం సాధించిన విశాఖ జట్టు

ముగిసిన బాస్కెట్‌బాల్ పోటీలు

పురుషుల విజేత తూర్పుగోదావరి జట్టు
మహిళల విన్నర్‌గా విశాఖపట్నం

పెనుమంట్ర, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : క్రీడలతో శారీరక ధృడత్వమే కాకుండా మానసిక ఆరోగ్యం పొందవచ్చని జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. మార్టేరులో మంగళవారం రాత్రి జరిగిన ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు ఫైనల్ మ్యాచ్‌లు ఉత్కంఠ భరితంగా సాగాయి. మంత్రి మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడలో రాణించి ఉన్నత స్థానాలకు చేరాలని కోరారు. క్రీడాకారులు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏషియన్ గేమ్స్ నిర్వహించారన్నారు. క్రీడాకారులకు ప్రోత్సాహ కాలు పెంచామన్నారు. ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ మార్టేరులో మల్టిపుల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. క్రీడాకారులకు ప్రభుత్వం ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలని క్రీడాకారులు కోరారు. జడ్పీచైర్మన్ గంటా పద్మశ్రీ, జడ్పీటీసీ ఉప్పలపాటి సురేష్‌బాబు పాల్గొన్నారు. పురుషుల విభాగంలో తూర్పు గోదావరి జిల్లా విన్నర్‌గా, అనంతపురం జిల్లా జట్టు రన్నర్‌గా నిలిచాయి. చిత్తూరు జిల్లా మూడో స్థానంలో నిలిచింది. మహిళల విభాగంలో విశాఖపట్నం విన్నర్‌గా, పశ్చిమగోదావరి జిల్లా రన్నర్‌గా గెలుపొందారు. తూర్పు గోదావరి జిల్లా మూడో స్థానంలో విజయం సాధించాయి. మంత్రి నిమ్మల వీరికి బహు మతులు ప్రదానం చేశారు.

డిజిటల్ పల్లెలు



పంచాయతీల్లో సేవలన్నీ ఇక ఆన్‌లైన్
జనవరి నుంచి డిజిటైలేజేషన్
పారదర్శకంగా ప్రభుత్వ సేవలు
కార్యదర్శులకు డిజిటల్ 'కీ'
వేగంగా సర్టిఫికెట్ల జారీ



ఏలూరు రూరల్/ అత్తిలి డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ఇప్పటి వరకు పంచాయతీల్లో ఏ సేవ కావాలన్నా మాన్యువల్‌గా దరఖాస్తు చేయాల్సిందే. ఈ విధానానికి కూటమి ప్రభుత్వం స్వస్తి పలకాలని నిర్ణయించింది. డిజిటిలేజేషన్ దిశగా అడుగులు వేస్తోంది. పంచాయతీల్లో ఇకపై డిజిటల్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రజలకు వేగంగా పారదర్శకంగా ప్రభుత్వ సేవలు అందనున్నాయి. కొత్త సంవత్సరం జనవరి నుంచి ఈ సేవలు అమలులోకి వస్తాయి. వీటికి సంబంధించి కార్యదర్శులకు డిజిటల్ 'కీ' అందుబాటులోకి రానున్నది. ఏలూరు జిల్లాలో 489 పంచాయతీలు ఉన్నాయి. ప్రతి కార్యదర్శికి సంబంధించిన సమగ్ర వివరాలను ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో పొందుపరుస్తు న్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో 393 పంచాయతీలు ఉన్నాయి. 20 మండలాలున్నాయి. అన్ని పంచాయతీల్లో ఈ కొత్త విధానాన్ని అమలు చేయనున్నారు. పంచాయతీలు జారీ చేసే వివిధ ధ్రువీకరణ పత్రాలకు నిరీక్షించాల్సిన అవసరం లేకుండా సులువుగా సర్టిఫికెట్లు పొందేలా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది.

కొత్త విధానం ఇలా

మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకుంటే వాటిని కార్యదర్శులు పరిశీలించి డిజిటల్ సంతకాలు చేస్తారు. అనంతరం మీసేవ నుంచి సర్టిఫికెట్లు తీసుకునేలా చర్యలు చేపట్టారు. పంచాయతీల ద్వారా ఏదైనా ధ్రువీకరణ పత్రాలను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వెంటనే నమోదు చేసి ఫోన్ నెంబర్లు, దరఖాస్తు సంఖ్య మేసేజ్ రూపంలో వస్తుంది. పత్రం సిద్ధం కాగానే మళ్లీ మెసేజ్ రూపంలో సమాచారం అందు తుంది. పంచాయతీలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చు. రెండు మూడు రోజుల వ్యవధిలో సర్టిఫికెట్లు పొందవచ్చు.

ఎక్కడ నుంచైనా చెల్లింపులు

ఎక్కడ ఏ మూలన ఉన్నా మీ సొంత గ్రామాల్లో ఇంటి, ఆస్తి పన్ను చెల్లించాలంటే పంచాయతీ వరకు వెళ్లనవసరం లేదు. ఉన్న చోట నుంచే ఆన్‌లైన్‌లో ఆస్తి పన్ను చెల్లించవచ్చు. స్వర్ణ పంచాయతీల్లో భాగంగా డిజిటల్ సేవలు అందు బాటులోకి రానున్నాయి. ఈ మేరకు పంచాయతీల్లో పాయింట్ ఆఫ్ సెల్ (పీవోఎస్) పరికరాలను సిద్ధం చేస్తున్నారు. వీటితో డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా బకాయిలు చెల్లించవచ్చు. వసూలు చేసిన మొత్తాలను పంచాయతీల పీడీ ఖాతాలకు జమ చేస్తారు. పంచాయతీల్లో తొలి దశలో ఆస్తి విలువ ధ్రువీకరణ పత్రాలు, వ్యాపార లైసెన్స్‌లు, జనన, మరణ, వివాహ, భవన నిర్మాణాలకు అనుమతులు వంటి సుమారు 80 సేవలను పంచాయతీ పోర్టల్లో అందుబాటులో పెట్టనున్నారు. గత ప్రభుత్వం ప్రజలకు సత్వర సేవలు అందించే విషయంలో నిర్లక్ష్యం వహించింది. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం డిజిటల్ పంచాయతీలను అభివృద్ధి చేసింది. వైసీపీ వచ్చాక ఎస్ఐపీ నిధులు ఇవ్వక పోవడంతో పోర్టల్ నిర్వహణ మూలన పడింది. కూటమి ప్రభుత్వం రావడంతో స్వర్ణ పంచాయతీ పోర్టల్ నిర్వహణను రాష్ట్ర ఆర్థిక నిర్వహణ సేవల సంస్థకు అప్పగిస్తుంది. దీంతో పంచాయతీల్లో దరఖాస్తు చేస్తే చాలు 80 రకాల సేవలు అందు బాటులోకి వస్తాయి.

మావుళ్ళమ్మ ఉత్సవాలకు నేడు శ్రీకారం

నేటి నుంచి 25 వరకు
నిజ రూప దర్శనం నిలిపివేత



భీమవరం టౌన్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : జనవరి 13 నుంచి భీమ వరం మావు ళ్లమ్మ వార్షిక మహోత్సవాల సందర్భంగా ఉత్సవ పందిళ్ళు వేసేందుకు బుధవారం ఉదయం 9 గంటలకు పందిరి రాటను నిలబెట్టనున్నారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కమిటీ ఏర్పాట్లును చేస్తోంది. ఆలయ ప్రధానార్చకుడు మద్దిరాల మల్లిఖార్జునశర్మ ఆధ్వ ర్యంలో పూజలు నిర్వహించి పందిరి రాటను నిలబెటనున్నారు. కమిటీ సభ్యులతోపాటు ఆలయ అధికారలు పాల్గొంటారు. మావుళ్ళమ్మ వార్షిక మహోత్సవాల్లో భాగంగా అమ్మవారి విగ్రహానికి రంగులు వేసే నిమిత్తం బుధవారం నుంచి అమ్మ వారి మూల విరాట్ దర్శనం నిలిపివేయ నున్నారు. ఉదయం 11 గంటలకు పూజలు నిర్వహించిన తరువాత అమ్మవారి ఆలయ తలుపులను మూసివేస్తారు. బాలాలయంలో అమ్మవారి కళశానికి, ఉత్సవ మూర్తికి ఆలయ ప్రధానార్చకుడు మద్దిరాల మల్లిఖార్జున శర్మ నిత్య పూజలు, హారతులను అందిస్తారు. భక్తులు అక్కడే దర్శనం చేసుకోవలసి ఉంటుంది. తిరిగి 25వ తేదీన ప్రత్యేక పూజలు చేసిన అనం తరం అమ్మవారి ములవిరాట్ దర్శనం కల్పిస్తారని ఈవో బుద్ధా మహాలక్ష్మి నగేష్ తెలియజేశారు.



ఫ్యాక్టరీని పరిశీలిస్తున్న నూనెగింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య చైర్‌పర్సన్ గండి బాబ్జి

ఆయిల్‌ఫెడ్ ప్రైవేటీకరణను జరగనివ్వం

పెదవేగి, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఏపీ ఆయిల్‌ఫెడ్ ప్రైవేటీకరణను జరగనివ్వబోమని ఆంధ్రప్రదేశ్ నూనెగింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య చైర్‌పర్సన్ గండి బాబ్జి రైతులకు హామీఇచ్చారు. గండి బాబ్జి పెదవేగిలోని ఏపీ ఆయిల్‌ఫెడ్ ప్రాసెసింగ్ యూనిట్(పామాయిల్ ఫ్యాక్టరీ)ను మంగళవారం సాయంత్రం సందర్శించారు. ఫ్యాక్టరీలో కలియతిరిగి, జరుగుతున్న ప్రాసెసింగ్‌ను ఆయన పరిశీలించారు. పలువురు రైతులు ఆయిల్‌పామ్ సాగులో ఎదురౌతున్న కష్టాలు, ఎరువుల యాజమాన్యం, వ్యయభారం, రాబడిని ఆయన ముందుంచారు. పెట్టుబడికి తగ్గ ఆదాయం రావడంలేదని, అదే పక్కనే ఉన్న తెలంగాణ రాష్ట్రంలో రైతులకు ఆశించిన రాబడి వస్తుందని, ఆ మేరకు ఆంధ్రప్రదేశ్‌లో కూడా అందించే ఏర్పాటు చేయాలని విన్నవించారు.



కేంద్ర బృందం లేసు పార్కు పరిశీలన

నరసాపురం రూరల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సీతారాంపురం లేసు పార్కును మంగళవారం సెంట్రల్ టీమ్ సభ్యులు పరిశీలించారు. పశ్చిమ జిల్లాను వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్‌లో భాగంగా క్రోచెట్ లేసును నేషనల్ లెవెల్‌లో సెలెక్ట్ చేయడం జరిగింది. దానిలో భాగంగా భారతదేశంలో 450 ప్రొడక్ట్స్‌ను ఆన్‌లైన్‌లో దేశ వ్యాప్తంగా వివిధ ప్రొడక్ట్స్ పంపించడం జరిగింది. వాటిలో నుంచి 40 ప్రొడెక్ట్స్‌ను సెంట్రల్ టీమ్ సభ్యులు ఎంపిక చేయడం జరిగింది. కమిటీ సభ్యులు పరిశీలించి ప్రొడెక్ట్స్‌లో ఒక దాన్ని బెస్ట్‌గా సెలెక్ట్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ హెచ్‌డీసీ వీసీ అండ్ ఎండీ ఎం విశ్వ, కేంద్ర బృందం సభ్యులు జాస్మన్‌కౌర్, నచ్చికత మిట్టల్, డీఆర్‌డీఏ పీడీ ఎం వేణుగోపాల్, కె.అప్పారావు, రవీంద్రగౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

లేసుకు వన్నె తెచ్చే విధంగా చర్యలు: కలెక్టర్

భీమవరం టౌన్: లేస్‌కు మరింత వన్నె తెచ్చేదిశగా అవసరమైన అన్ని చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని న్యూఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం ఆంధ్రప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.విశ్వ ఆధ్వర్యంలో కలుసుకుని లేస్ ఉత్పత్తులపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లేస్ అల్లికలలో నూతన డిజైన్లను తయారు చేయడానికి అల్లికదారులకు సూచించడం జరిగిందని, లేసు అల్లికలను మరింత ఆకర్షణీయంగా తయారు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బొత్స

రైతుల పరిస్థితి దయనీయం: ఎమ్మెల్సీ బొత్స

ఇరగవరం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలో రైతుల పరిస్థితి ఎంతో దయనీయంగా ఉందని వైసీపీ రీజనల్ కో ఆర్డినేటర్, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల వైసీపీసమీక్షా సమావేశం తణుకు పట్టణంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు, రైతులు, విద్యుత్ బిల్లుల పెంపుపై పోరాటం చేయాలని మాజీ ముఖ్య మంత్రి జగన్ పిలుపునివ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఈనెల 13న రైతు సమస్యలపై కలెక్టర్లకు వినతిపత్రం అందజేయడం, ఈనెల 27న విద్యుత్ బిల్లుల పెంపుపై ఉద్యమం, జనవరి 3న ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఉద్యమించడం జరుగుతుందన్నారు. అకాల వర్షాలతో తడిచిన ధాన్యాన్ని రైతులు ఎంతో కొంతకు అమ్ముకోవాల్సిన దుస్థితి రాష్ట్రంలో ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాద్, కవురు శ్రీనివాస్, మాజీ మంత్రులు తానేటి వనిత, కొట్టు సత్యనారాయణ, కారుమూరి వెంకట నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు చీర్ల జగ్గిరెడ్డి, తలారి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థుల నుంచి ప్రాణ హాని

కోర్టు తీర్పుకు కట్టుబడి ఉంటాం.. సత్తెమ్మ దేవాలయ పిటీషన్‌దారుడు స్పష్టం

నరసాపురం రూరల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సీతారాంపురం సౌత్‌లో సత్తెమ్మ దేవాలయం వివాదం రోజుకో మలుపు తిరుగుతున్నది. సుమారు 100 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయాన్ని తొలగించాలంటూ గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు చెరుకూరి ప్రసాదరాజు కోర్టులో పిటిషన్ వేసిన విషయం విదితమే. దీనిపై సోమవారం గ్రామస్థులు ఫైర్ అయ్యారు. వైసీపీ నాయకుడు పిటీషన్ ఉపసం హరించుకోవాలని అల్టిమేట్ కూడా ఇచ్చారు. ఈ నేపథ్యంలో ప్రసాదరాజు ఆయన కుటుంబ స భ్యులు మీడియా ముందుకొచ్చారు. మంగళ వారం రాత్రి విలేకర్లతో మాట్లాడుతూ ఈ వివాదాన్ని గ్రామానికి చెందిన ఆరుగురు ఉద్దేశపూర్వకంగా రెచ్చగొడుతున్నారన్నారు. అల యం నుంచి వచ్చే శబ్ధాల వల్ల తన కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారని, ఇదే విషయాన్ని గ్రామ పెద్దలకు తెలియజేయడం జరిగిందన్నారు. ఇదిగో అదిగో అంటూ కాలయపన చేసి ఇప్పుడు మా కుటుంబ సభ్యులపై ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని జరిగితే ఆ ఆరుగురే బాధ్యత వహించాలన్నారు. ఈ విషయంలో కోర్టు నిర్ణయానికే తమ కుటుంబం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం

మునునూరు, డిసె ంబరు 10 (ఆంధ్రజ్యోతి): మునునూరు గ్రామంలో దేవర చెరువు సమీపంలో మంగళవారం గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం కనిపించడ ంతో రైతులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్ళి చుట్టుపక్కల పరిసరాలు, మృతదేహన్ని పరిశీలించారు. మృతుడి వయస్సు 65 నుంచి 70 సంవత్సరాలు ఉంటాయని, అతని వద్ద ఊరు, పేరుకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు లభించలేదని పోలీసులు తెలిపారు. మృతుడి ఎత్తు 5 అడుగులు, ఆరెంజ్ రంగు టీషర్ట్ మాత్రమే ధరించి ఉన్నాడు. రెండు రోజుల క్రితం మృతుడు మండలంలోని వలసపల్లి గ్రామంలో మతిస్థిమితం లేకుండా అటు, ఇటు తిరిగినట్లు స్థానికులు చెబుతు న్నారు. వృద్ధుడి మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వృద్ధుడి ఆచూకీ తెలిసిన వారు 94407 96441 నెంబరును సంప్రదించాలని ఏఎస్సై తెలిపారు.

ANDHRA JYOTHI AJC CLASSIFIEDS
ఆంధ్రజ్యోతి
DAILY CLASSIFIEDS
క్లాసిఫైడ్స్ (ప్రతిరోజు)

GOLD FINANCE
బంగారం కొనబడును, బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకి తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర: 83338 33368
AJB -225408

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లైయిమ్స్‌కు, దాని వల్ల ఏర్పడిన మోసాలకు ప్రకటనదారులతో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడిపిటి

సీపీఎస్ రద్దు కోసం సైకిల్ యాత్ర చేపట్టినా, శ్రీకాకుళం నుంచి అమరావతి వరకు బస్సుయాత్ర నిర్వహించినా ప్రభుత్వ ఒత్తిళ్లకు లొంగకుండా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించిన నాయకుడు గోపిమూర్తి. ఈనెల 5వ తేదీన జరిగిన తూర్పు పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో యూటీఎఫ్ బలపరిచిన బొర్రా గోపిమూర్తి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ చరిత్ర లోనే అత్యధిక మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిచాడు. సోమవారం నాడు కాకినాడ లో నిర్వహించిన కౌంటింగ్‌లో తన సమీప ప్రత్యర్థి గంధం నారాయణ రావుకు 5259 ఓట్లు రాగా, గోపిమూర్తికి 9165 మొదటి ప్రాధాన్యత ఓట్లు తో గెలుపొందారు. నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన బొర్రా గోపిమూర్తితో 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూ..

\- నిడమర్రు

నా బాధ్యత పెరిగింది

ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారమే అజెండా ...

'ఆంధ్రజ్యోతి'తో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గోపిమూర్తి



ఇంటర్వ్యూ..

ప్రశ్న: మీ ఉపాధ్యాయ జీవితం ఎప్పుడు ప్రారంభమైంది ?

1998 ఆగస్టు 19న ఆచంట మండలం భోగలాపురంలో సెకండ్ గ్రేడు ఉపాధ్యాయుడుగా జీవితం ప్రారంభమైంది.

ప్ర: యూటీఎఫ్‌లో ఎలాంటి పాత్ర పోషించారు ?

నా ఉద్యోగ జీవితంతో పాటు ఉపాధ్యాయ ఉద్యమాల పట్ల ఎక్కువగా ఆకర్షితునయ్యాను. యూటీఎఫ్ కార్యకర్తగా పనిచేయడం నాకు ఎనలేని గుర్తింపునిచ్చింది. ఉపాధ్యాయ సమస్యల కోసం సంఘం ఇచ్చిన పిలుపు మేరకు నాశక్తి మేరకు పనిచేశాను. ముఖ్యంగా మా నాయకుడు మాజీ ఎమ్మెల్సీ స్వర్గీయ షేక్ సాబ్జితో పని చేసిన పోరాటాలు, ఉద్యమాలు నాకు ఎన్నో పాఠాలు నేర్పింది. ఉద్యోగం జీవింతంలో నేను పాల్గొన్న అసెంబ్లీ ముట్టడి, సి.ఎం క్యాంపుఆఫీసు ముట్టడి, విజయవాడ ధర్నా వంటి ఉద్యమాలను, పోరాటాలను గుర్తుంచుకొని యూటీఎఫ్, మిత్ర సంఘాల నాయకులు, కార్యకర్తలు నా విజయం కోసం పగలు, రాత్రి ఎంతో కష్టపడ్డారు.

ప్ర: ఎమ్మెల్సీగా ఎన్నికైన మీ లక్ష్యం ఏమిటీ ?

ఉపాధ్యాయ సంఘ నేతగా కన్నా ఇప్పుడు ఎమ్మెల్సీగా నా బాధ్యత మరింత పెరిగింది. శాసనమండలి సమావేశాలలో, రాష్ట్ర సచివాలయ సమావేశాలలో ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల కోసం నిరంతరం పనిచేస్తా. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, అప్రంటీస్ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు, సీఆర్‌పీల సమస్యల కోసం కృషి చేస్తాను.

ప్ర: ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతం కోసం ఏం చేస్తారు. ?

ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ తగ్గడానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు, యాప్‌ల భారం, ఎండీఎం నిర్వహణ భారం, నిత్యం ఆన్‌లైన్ వర్క్‌లతో బోధన సన్నగిల్లుతోంది. ప్రభుత్వ విద్యావ్యవస్థ బలపడాలంటే అందరూ చిత్తశుద్ధితో పనిచేయాలి. ఉపాధ్యాయులను బోధనకు ఉపయోగించి మిగిలిన పనుల నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ప్రతి పాఠశాలకు రికార్డు అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్, ఆయా వంటి ఉద్యోగులను నియమించడం ద్వారా ఉపాధ్యాయులు పూర్తి స్థాయిలో బోధనకు దృష్టి పెట్టడం జరుగుతుంది. తద్వారా మెరుగైన ఫలితాలు వస్తాయి.

ప్ర: ఉపాధ్యాయులకు మీరిచ్చే సందేశం ?

ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల కోసం నిరంతరం పనిచేయడమే లక్ష్యం. మీ సమస్యలను మా దృష్టికి తీసుకొని వచ్చిన వెంటనే పరిష్కారానికి కృషి చేస్తాను. నాకు మద్దతునిచ్చిన ప్రతి ఒక్క సంఘానికి, నాయకులుకు, కార్యకర్తలకు, నాకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు. మా యూటీఎఫ్ ఉద్యమ నేత స్వర్గీయ షేక్ సాబ్జి అడుగుజాడలలో నడస్తూ అందరికీ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను.

మొగల్తూరు సొసైటీలో రుణాల అవకతవకలపై విచారణ



విచారణ చేస్తున్న అసిస్టెంట్ రిజిస్ట్రార్ జె.వెంకటేశ్వరరావు

మొగల్తూరు, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మొగల్తూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో 51 విచారణ కొనసాగుతోంది. 2023లో నాటి సంఘ ఆడిట్ అధికారి నిబంధనలకు విరుద్ధంగా రుణాలు ఇచ్చారని, కొంత మంది రైతులకు వడ్డిని తగ్గించి వసూలు చేశారని సుమారు 80లక్షలు నిధుల మళ్ళింపు జరిగినట్టు గుర్తించి 51వ విచారణకు ఆదేశించారు. విచారణ సమయంలో నాటి వైసీపీ ప్రభుత్వంలో నాటి సహకార మంత్రి నుంచి స్టే రావడంతో విచారణ జరుగుతండగా నిలుపుదల చేశారు. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పడవల సూర్యనారాయణ అనే రైతు ఈసొసైటీపై 51వ విచారణ కొనసాగించాలని ప్రభుత్వానికి విన్నవించడంతో వైసీపీ ప్రభుత్వంలో వచ్చిన స్టేని కూటమి ప్రభుత్వం ఉపసంహరించుకుంది. దీంతో గత రెండు నెలలుగా సొసైటీపై విచారణ కొనసాగుతోంది. ఈ విచారణను నరసాపురం సబ్ డివిజన్ కోఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ జె.వెంకటేశ్వరరావు నిర్వహిస్తున్నారు. మంగళవారం మొగల్తూరు సహకార సంఘంలో విచారణకు వచ్చిన ఆయన తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే 1800 మంది సంఘ సభ్యులకు నోటీసులు జారీచేసి విచారణ చేస్తున్నామన్నారు. సంఘ సభ్యుల విచారణ అనంతరం సంఘ నాటి పాలకవర్గ డైరెక్టర్‌లను కూడా విచారిస్తామన్నారు. ఈవిచారణలో ఉన్న రికార్డులు ప్రకారం కుటుంబ రుణాలు రూ.10లక్షల 35వేలు, దస్తావేజులు లేకుండా టెన్ వన్ అడంగళ్ ద్వారా 10లక్షల 11వేలు రుణాలు ఇచ్చినట్టుగా గుర్తించామన్నారు. ఆన్‌లైన్‌లో భూమి రికార్డు లేకుండా రూ.14లక్షల 32వేలు, ఫిష్ ఫీడ్‌కు మంజూరు చేసిన రూ. కోటి 32 లక్షల 40 వేల 795 రుణాలకు సంబంధించి సరైన ఆధారాలు లేవని గుర్తించడం జరిగిందన్నారు. సంఘ సొంత నిధులు నుండి రూ.31 లక్ష 96 వేల 825 వేలు నిబంధనలకు అతీతంగా రుణాలు పొందారని సంఘ సభ్యుల నుంచి వసూలు చేయాల్సిన మొత్తం కంటే కొంత మంది వద్ద తక్కువ వసూలు చేసినట్టుగా విచారణలో తేలిందని ఈనివేదికను త్వరలో ఉన్నతాధికారులకు అందిస్తామన్నారు.

ఎస్సీ జాతీయ కమిషన్ దృష్టికి లెక్కల టీచర్ వ్యవహారం

ఎస్పీకి నోటీసు జారీ

ద్వారకాతిరుమల, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ద్వారకాతిరుమల ఎంపీయూపీ పాఠశాలలో విద్యార్థులను కొట్టి, కులం పేరుతో దూషించారన్న అభియోగంపై లెక్కల టీచర్ ఎంఎస్‌వీ ముత్యాలరావు వ్యవహారం షెడ్యూల్ కులాల జాతీయ కమిషన్ (ఎస్‌సీఎన్‌సీ) దృష్టికి వెళ్లింది. ఈక్రమంలో షెడ్యూల్ కులాల జాతీయ కమిషన్ డైరెక్టర్ జి.సునీల్‌కుమార్ జిల్లా ఎస్పీకి మంగళవారం నోటీసు జారీ చేశారు. ఈ నోటీస్ అందిన 20రోజులలోపు సదరు వ్యక్తిపై ఏ విధమైన చర్యలు తీసుకొన్నారో నోటీస్‌లో తెలిపిన ఫార్మెట్ ప్రకారం తెలియజేయాలని కోరింది. ఏ విధమైన రిప్లైను కమిషన్ అందుకోకుంటే సివిల్ కోర్టు పవర్స్‌ను వినియోగించుకుని స్వయంగా లేదా రిప్రజెంటేటివ్‌గా తమ కమిషన్ ఎదుట హాజరయ్యేలా సమన్స్ జారీ చేస్తామని నోటీస్‌లో ఎస్పీకి తెలిపారు. ద్వారకాతిరుమలకు చెందిన గుండే ధర్మరాజు తన కుమారుడు త్రివిక్రమ్‌ను, గుండే మాణిక్యం కుమార్తె సహస్రను సదరు టీచరు దారుణంగా కొట్టడమేకాకుండా కులం పేరుతో దూషించినట్లు బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఏపీ అధ్యక్షుడు బేతాళ సుదర్శనం ద్వారా షెడ్యూల్‌కులాల జాతీయకమిషన్‌కు ఈనెల 6న ఫిర్యాదు చేశారు. ఈక్రమంలో ముందుగా తాము ఎంఈఓ, ఎస్ఐ, కలెక్టర్‌కు ఈ ఘటనపై ఫిర్యాదు చేసినా ఏ విధమైన చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా దీనిపై పూర్తిస్థాయి విచారణ నిర్వహించి, అతనిపై ఎస్సీఎస్టీ కేసు నమోదు చేయాలని చట్టపరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కమిషన్‌ను కోరారు.

క్రైమ్ కార్నర్

మహిళ అనుమానాస్పద మృతి

కాళ్ళ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): గృహిణి అనుమానాస్పద మృతిపై కాళ్ళ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. ఎస్ఐ ఎస్. శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం ఎస్‌సి బోస్ కాలనీలో పొరపాటి ఆశాజ్యోతి (22) సోమవారం రాత్రి అనుమానాస్పద స్థితిలో ఫ్యాన్‌కి ఉరి వేసుకుని చనిపోయింది. మృతురాలి తండ్రి గులుగుపల్లి వెంకటరత్నం, ఆయన కుమారులు ఇచ్చిన ఫిర్యాదుపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతదేహాన్ని తహసీల్దార్ జి.సుందర్‌సింగ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకిరణ్ పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమవరం ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

బైక్ అదుపు తప్పి యువకుడి మృతి



పాలకోడేరు, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): పాలకోడేరు గ్రామానికి చెందిన కడలి శేషకుమార్ భీమవరంలో పని చేస్తూ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్నాడు. శేషకుమార్ (31) మంగళవారం ఉదయం భీమవరం వైపు నుంచి గొల్లలకోడేరు మీదుగా పాలకోడేరు వెళ్తుండగా బ్రిడ్జి డౌన్‌లో బైక్ అదుపు తప్పి పక్కనే ఉన్న పంట బోదెలో పడిపోయాడు. ఇతనిపై తాను నడుపుతున్న బైక్ పడిపోవడంతో అతను మృతి చెందాడు. ఆ రహదారిలో నిత్యం ఎవరో ఒకరు ప్రయాణాలు సాగిస్తూనే ఉంటారు. అటువంటి ప్రధాన రహదారిలో ఇతను పడిపోయిన సమయంలో ఎవరూ చూడకపోవడంతోనే శేషకుమార్ మృతి చెందాడని స్థానికులు వాపోతున్నారు. శేషకుమార్‌కు తల్లి, తమ్ముడు ఉన్నారు. తమ్ముడు రామ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాలకోడేరు ఎస్ఐ రవివర్మ అనుమానాస్పద మృతి కేసుగా నమోదు చేసి మృతదేహాన్ని శవపంచనామా నిర్వహించి భీమవరం ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

కుటుంబ కలహాలతో ఆత్మహత్య

పాలకొల్లు రూరల్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): పాలకొల్లు మండలం వెలివెల గ్రామానికి చెందిన పెనుమాల రాంబాబు(45) కుటుంబ కలహాలతో సోమవారం రాత్రి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ బి.సురేంద్రకుమార్ తెలిపారు. మృతునికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు. కుమారుడు రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

నలుగురు అంతర్‌జిల్లా దొంగల అరెస్టు

- 88 లక్షల 73 వేల 500 రూపాయలు విలువైన చోరీ సొత్తు స్వాధీనం
- నగదు 63 వేల రూపాయలు స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న బంగారపు ఆభరణాలు, వెండి వస్తువులు

ఏలూరు క్రైం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ఇళ్ళ దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు అంతర్ జిల్లా దొంగలను అరెస్టు మొత్తం 88 లక్షల 73 వేల 500 రూపాయలు విలువ కలిగిన బంగారు, వెండి వస్తువులు, 63 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్టు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివకిశోర్ చెప్పారు. ఏలూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ కేపీఎస్ కిశోర్, అదనపు ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు, ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్‌లు పాల్గొన్నారు. కేసుల వివరాలను ఎస్పీ వెల్లడించారు. ఏలూరు జిల్లాలోని గణపవరం, భీమడోలు, పశ్చిమ గోదావరి జిల్లా ఉండి, ఆకివీడు పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు నేరాలకు పాల్పడ్డ ముఠా కోసం జిల్లా పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చేపట్టారు. భీమడోలు సీఐ యుజె విల్సన్, నిడమర్రు సీఐ ఎంవి సుభాష్, ఎస్ఐలు సుధాకర్, మణికుమార్, సూర్యభగవాన్, ఎన్ వీర ప్రసాద్ వారి బృందాలు గాలింపు చేపట్టారు. ఈ నేరాలకు పాల్పడిన ఆకివీడు మండలం పెదకాపవరం గ్రామానికి చెందిన కర్రెడ్డి మణికంఠ సాయి శ్రీనివాస్ (23), యార్లపాటి మౌనిసన్ని అలియాస్ సన్ని (23), పెడ్డా హేమ కుమార్ అలియాస్ హేమంత్, పెద్దిరెడ్డి రత్న శేఖర్ (20)లను అరెస్టు చేశారు. వీరు తాళాలు వేసి ఉన్న ఇళ్లను గుర్తించి రాత్రి వేళ వాటిని పగలుగొట్టి నేరాలకు పాల్పడుతున్నారు. వీరిని అదుపులోకి తీసుకుని విచారించి 700 గ్రాముల బంగారపు వస్తువులు, 7 కేజీల వెండి వస్తువులు, 63 వేల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్పీ చెప్పారు.

పని మనిషే నేరస్తురాలు

ఏలూరు త్రి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతినగర్ 13వ రోడ్డులో ఎర్రంశెట్టి సురేష్ తన కుటుంబంతో నివాసం ఉంటున్నారు. ఆయన పంచాయతీరాజ్ శాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ఆయన తల్లికి అనారోగ్యం కావడంతో సత్రంపాడునకు చెందిన చింతా అనిత వెంకటలక్ష్మి అలియాస్ అనిత (45) అనే ఆమెను పనిమనిషిగా పెట్టుకున్నారు. రెండున్నర సంవత్సరాల నుంచి ఎంతో నమ్మకంగానే పనిచేస్తుంది. ఆమె గతంలో అనిత వన్‌గ్రామ్ గోల్డ్ వ్యాపారం చేసి అప్పులపాలై వడ్డీలు కట్టలేక ఇంటి పనికి చేరింది. ఆ ఇంట్లో పనిచేస్తూ ఆనుపాను కనుగొని బీరువాలో ఉన్న బంగారపు వస్తువులను ఇంటి వాళ్ళు లేని సమయంలో తస్కరించాలని ప్రణాళిక సిద్ధం చేసుకుంది. రెండు నెలలుగా కప్‌బోర్డులో ఉన్న తాళాలు తీసుకుని బీరువా తెరచి అప్పుడొక వస్తువు అప్పుడొక వస్తువు ఈ విధంగా మొత్తం 302 గ్రాములు బంగారాన్ని అపహరించింది. ఈ సంఘటనపై సురేష్ త్రి టౌన్ పోలీసులకు ఇటీవల ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు నిందితురాలిని విచారించి మొత్తం బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీంతో అనితను మంగళవారం ఉదయం అరెస్టు చేశారు. స్వాధీనం చేసుకున్న బంగారం విలువ 18 లక్షల 73 వేల 500 రూపాయలు ఉంటుందని వెల్లడించారు.

అధికారులకు ప్రశంసా పత్రాలు, రివార్డులు

అంతర్‌జిల్లా దొంగలను అరెస్టు చేసిన అధికారులు, సిబ్బందికి, ఇంట్లో పనిచేస్తూ ఆ ఇంట్లోని బంగారాన్ని అపహరించిన మహిళను అరెస్టు చేసిన అధికారులు, సిబ్బందికి ఎస్పీ కిశోర్ నగదు రివార్డులను, ప్రశంసా పత్రాలను అందించారు. అందుకున్న వారిలో ఏలూరు డీఎస్పీ డి శ్రావణ్‌కుమార్, భీమడోలు సీఐ యుజె విల్సన్, నిడమర్రు సీఐ ఎన్‌వి సుభాష్, త్రి టౌన్ సీఐ ఎస్ కోటేశ్వరరావు, భీమడోలు ఎస్ఐ సుధాకర్, గణపవరం ఎస్ఐ మణికుమార్, చేబ్రోలు ఎస్ఐ సూర్యభగవాన్, నిడమర్రు ఎస్ఐ వీరబాబు, ఏలూరు త్రి టౌన్ ఎస్ఐ పి రాంబాబు, పలువురు హెడ్ కానిస్టేబుళ్ళు ఉన్నారు.

గంజాయి ముఠా గుట్టు రట్టు

- పది మంది అరెస్టు
- మరొకరి కోసం గాలింపు
- 19 గంజాయి లిక్విడ్ బాటిళ్ళు స్వాధీనం



నిందితులను అరెస్టు చేసి వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీవేద

మొగల్తూరు, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మొగల్తూరు మండలంలో గంజాయి ముఠా గుట్టు రట్టు అయ్యింది. మంగళవారం లిక్విడ్ గంజాయి కలిగి ఉన్న 10 మంది యువకులు అరెస్ట్ కాగా మరొకరి కోసం గాలిస్తున్నట్టు నరసాపురం డీఎస్పీ జి.శ్రీవేద తెలిపారు. మొగల్తూరు పోలీస్ స్టేషన్‌లో నిందితులను విలేకరుల ఎదుట ప్రవేశపెట్టి ఈ కేసు వివరాలు వెల్లడించారు. మండలంలోని ముత్యాలపల్లి గ్రామంలో పది మంది యువకులు అనుమానాస్పదంగా ఉన్నారనే సమాచారంతో సీఐ దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్ఐ జి.వాసు సిబ్బంది దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా కృష్ణాజిల్లా బంటుమిల్లి మండలం చోరంపూడి గ్రామానికి చెం దిన పొన్నమండ కృష్ణప్రసాద్, అదే గ్రామానికి చెందిన రామాని కుసుల్ దుర్గ, మచిలీపట్నం లోని గిలకలదిండికి చెందిన వల్లభుని గోపాలకృష్ణ, రామాని మనోజ్ కుమార్, మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామానికి చెం దిన దొంగ ప్రసాద్, నరసాపురం పట్టణానికి చెందిన కొల్లాటి వాసుదేవ్, జోశ్యుల సుబ్రహ్మణ్యం విశ్వేశ్వర, కర్రి ఆదిత్య వినాయక పవన్ కుమార్, మొగల్తూరు గ్రామానికి చెం దిన చదలవాడ కృపావరం, ఇరగవరం మం డలం కాకిలేరుకు చెందిన వీరవల్లి సుధీర్‌లను అరెస్ట్ చేసి 135.198 మిల్లీ గ్రాముల బరువు గల 19 సీసాల లిక్విడ్ గంజాయి, 8 సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నామని మరో వ్యక్తి పరారీలో ఉన్నాడన్నారు. గంజాయి విలువ మార్కెట్ ధర ప్రకారం రూ.95వేలు ఉంటుందన్నారు. ఇదిలా ఉండగా అరెస్ట్ అయిన పది మందిలో ఆరుగురిపై పలు స్టేషన్‌లలో కేసులున్నాయన్నారు.

శిథిలావస్థలో గరగపర్రు వంతెన

» విరిగిన రెయిలింగ్, పాడైన పిల్లర్ » వాహనదారులు, ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు

పాలకోడేరు, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : భీమవరం-తాడేపల్లిగూడెం రహదారిలో గరగపర్రు గ్రామం వద్ద ఉండి పంట కాల్వపై సుమారు 50 ఏళ్ల క్రితం నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరుకోవడంతో అటుగా వెళ్లే ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారిపై నిత్యం వందలాది వాహనాలు వెళుతుంటాయి. ఈ రహదారిని అటు లోసరి నుంచి ఇటు తాడేపల్లిగూడెం వైపు జాతీయ రహదారికి లింక్ చేసే విధంగా రాష్ట్ర హైవే రహదారిగా కూడా గుర్తింపబడింది. ఇంత ప్రాముఖ్యత కలిగిన రహదారిలో వంతెన శిథిలావస్థకు చేరుకోవడంతోపాటు ఇరుకుగా మారడంతో భారీ వాహనాలు ప్రయాణం సాగించేటప్పుడు వంతెనపై ఇరుక్కుపోతున్నాయి. వంతెనకు ఇరువైపులా ఉండాల్సిన రెయిలింగ్స్, ఓ పిల్లర్ పాడైంది. ఆర్అండ్బీ అధికారులు సుమారు నెల రోజుల క్రితం ఈ రహదారిపై భారీ వాహనాలు నిషేధమంటూ సంబంధిత బోర్డును ఏర్పాటు చేయడంతో భారీ వాహనాలు ప్రయాణాలు సాగించకుండా ఉండే విధంగా ఇనుప రాడ్లను ఏర్పాటు చేశారు. ఈ బ్రిడ్జిని అధికారులు త్వరితగతిన నిర్మించి ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.



గరగపర్రులో ఉండి పంట కాలువపై శిథిలావస్థకు చేరుకున్న వంతెన దృశ్యాలు

నేడు మండల పరిషత్ సమావేశం

ఆచంట, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఆచంట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 10 గంటలకు స్థానిక కార్యాలయం వద్ద ఎంపీపీ దిగుమర్తి సూర్య కుమారి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వి. పూర్ణబాబ్జి తెలిపారు. సమావేశానికి సభ్యులతోపాటు అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

పాలకోడేరు, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): పాలకోడేరులోని పాలకోడేరు సొసైటీ బ్యాంక్ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు క్షత్రియ సేవా సమితి సభ్యులు గాదిరాజు వెంకట కృష్ణంరాజు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం జరిగే ఈ వైద్య శిబిరంలో పరమహంస యోగానంద కంటి ఆస్పత్రి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేస్తారన్నారు.

12, 13 తేదీల్లో జాబ్ మేళా

పాలకొల్లు అర్బన్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : పాలకొల్లులోని చాంబర్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో ఈ నెల 12, 13 తేదీలలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ డి వెంకటేశ్వరరావు తెలిపారు. ఐసిఐసిఐ బ్యాంక్, టాప్ కమర్షియల్ బ్యాంక్, ఎఫ్ఎస్ఐటి సొల్యూషన్స్ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయని, ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకూ ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు. ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైన 27 ఏళ్ళ వయస్సులోపు వారు అర్హులని, మరిన్ని వివరాలకు 98497 12739, 99120 46234 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

13న విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

నరసాపురం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సబ్‌స్టేషన్ వద్ద ఈ నెల 13న విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు ఈపీడీసీఎల్ ఈఈ మధు కుమార్ చెప్పారు. దీనికి వేదిక చైర్మన్ సత్యనారాయణ, విద్యుత్ సాంకేతిక సభ్యులు ఎస్. మణి కూడా హాజరవుతారన్నారు. సబ్‌డివిజన్ పరిధిలోని వినియోగదారులు మీటర్ రీడింగ్, లోఓల్టేజ్, అధిక బిల్లులు, విద్యుత్ కనెక్షన్‌కు సంబంధించిన సమస్యల్ని తీసుకొచ్చి పరిష్కరించుకోవచ్చన్నారు.

మానవ హక్కుల పరిరక్షణకు చట్టాలు

భీమవరం క్రైం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మానవ హక్కుల పరిరక్షణకు చట్టాలున్నాయని వారి పరిరక్షణ సంస్థలు ఉన్నాయని, మానవ హక్కుల ఉల్లంఘన జరిగితే ఆ సంస్థలను సంప్రదించవచ్చుని' ప్యానల్ న్యాయవాది పి.అంబేడ్కర్ అన్నారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం భీమవరం మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో 33వ వార్డు సచివాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ప్యానల్ న్యాయవాది డి.రవికిరణ్, పారా లీగల్ వలంటీర్ వి.శ్రీలక్ష్మి, అడ్మిన్ సెక్రటరీ వై.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'బైట్'లో అవగాహన..

పాలకోడేరు: పెన్నాడ గ్రామంలోని భీమవరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (బైట్) కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. మానవ హక్కులు, పౌరుల బాధ్యత అంశంపై విద్యార్థులకు ఎంబీఏ హెచ్ఓడి సిహెచ్. రోహిణి అవగాహన కల్పించారు. విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ కొప్పర్తి సురేష్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ మనోహర్, అకడమిక్ డీన్ డాక్టర్ కురెళ్ళ భాస్కరరావు, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

బుర్రకథ కళాకారుడు దుర్గా ప్రసాద్ మృతి



తాడేపల్లిగూడెం రూరల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ బుర్రకథ కళాకారుడు యడవల్లి దుర్గా ప్రసాద్ (60) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన తాడేపల్లి గూడెంలోని వీకర్స్ కాలనీ వాసి. రాష్ట్ర స్థాయి బుర్రకథ పోటీల్లో రెండుసార్లు ఉత్తమ బహుమ తిని అందుకున్నారు. ఆకాశవాణి, దురదర్శన్‌లలో ఎన్నో కళాప్రదర్శనలు చేశారు. ఆయన మృతికి తాడేపల్లిగూడెం రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘ అధ్యక్షుడు సూరంపూడి వెంకట రమణ, కార్యవర్గ సభ్యులు సంతాపం తెలిపారు.

వృద్ధులకు దుప్పట్ల వితరణ

భీమవరం అర్బన్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): 'వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా' పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్షేమ కార్యక్రమంలో పార్టీ జిల్లా కన్వీనర్, అడ్వొకేట్ ఎండి మున్వర్ భీమవరంలోని వీరమ్మ పార్క్ వద్ద ఉన్న ప్రేమాలయం వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు చలి నుంచి రక్షణకు దుప్పట్లు, టోపీలు అందించారు. ప్రేమాలయం నిర్వాహకురాలు భవానీ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం రాశుల పరిశీలన

అత్తిలి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అత్తిలి, పాలూరు గ్రామాల్లో మంగళవారం సివిల్ సప్లై డీఎం శివ ప్రసాద్ పర్యటించి ధాన్యం రాశులను పరిశీలించారు. తుపాను ప్రభావం కారణంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రానున్న మూడు రోజుల పాటు వరి కోతలు వాయిదా వేసుకోవాలని, కోసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని ఆయన రైతులను కోరారు.

హెల్మెట్ ధారణతో ప్రాణ రక్షణ

తాడేపల్లిగూడెం రూరల్ డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రతి వాహన చోదకుడు హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని ట్రాఫిక్ ఎస్సై కొండలరావు సూచించారు. పట్టణంలోని వాసవి డిగ్రీ కళాశాలలో మంగళవారం హెల్మెట్ ధారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ సిబ్బంది, ప్రిన్సిపల్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జంతు హక్కుల పరిరక్షణ సామాజిక బాధ్యత

భీమవరం టౌన్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : జంతువులకు కూడా హక్కులుంటా యని ఐక్యరాజ్య సమితి ప్రపంచ వ్యాప్తంగా జంతువుల హక్కుల పరిరక్షణ కోసం కొన్ని హక్కులు కల్పించాయని, వాటిని ప్రజలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కె. మురళీకృష్ణ అన్నారు. జిల్లా జంతు సంక్షేమ సంఘం, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో భీమవరం పశువుల ఆసుపత్రి ప్రాంగణంలో ప్రపంచ జంతు హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. డిప్యూటీ డైరెక్టర్ డా. జావర్ హుస్సేన్ మాట్లాడుతూ జంతువులను హింసించడం, జంతువధ, నిర్బంధం నేరమన్నారు. జంతువుల హక్కులు పరిరక్షించడం సామాజిక బాధ్యత అన్నారు. సంఘ సేవకుడు చెరుకువాడ రంగసాయి జంతు హక్కుల పరిరక్షణ ప్రతిజ్ఞ నిర్వహించి సర్ సీవీ రామన్ స్కూల్ విద్యార్థులకు జంతు హక్కుల పరిరక్షణ - మానవుల బాధ్యత అనే అంశంపై పోటీలు నిర్వహించి అధికారుల సౌజన్యంతో బహుమతులు అందజేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ పెండ్యాల సరిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజాన్ని స్థాపించాలి

ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపన సామాజిక బాధ్యత అని, ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించడానికి అందరూ సహకరించాలని మునిసిపల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి అన్నారు. భీమవరం ఏఆర్ కేఆర్ మున్సిపల్ హైస్కూల్లో భీమవరం పురపాలక సంఘం, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన సదస్సు ప్రచార ర్యాలీ నిర్వహించారు.

అదానీ అవినీతిపై విచారణ జరిపించాలి : సీపీఐ

ఇరగవరం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : సోలార్ విద్యుత్ కొనుగోలులో అదానీ అవినీతిపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ విచారణ జరిపించాలని, మణిపూర్ హింసాకాండపై పార్లమెంటులో చర్చించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. సీపీఐ దేశ వ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ అశోక్ వర్మకు అందజేశారు. పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం రూరల్: అదానిని వెంటనే అరెస్టు చేయాలని సీపీఐ నాయకులు తాడేపల్లిగూడెంలో నిరసన తెలిపారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సీతారాం ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అదానీకి కొమ్ముకాస్తోందన్నారు.

ఆత్మ గౌరవానికి పెద్దపీట వేద్దాం

తాడేపల్లిగూడెం రూరల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకుని ఆడవారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ప్రతీ ఇంటి పెద్ద బాధ్యత తీసుకోవాలని ఎంపీడీవో ఎం. విశ్వనాదశర్మ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం ఎల్. అగ్రహారం జడ్పి ఉన్నత పాఠశా లలో మంగళవారం ప్రపంచ మరుగు దొడ్ల దినోత్సవ ముగింపు కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించి వాటి పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చిన మండలంలోని పెదతాడేపల్లికి చెందిన కె. నాగేశ్వరరావు, ఎల్. అగ్రహారానికి చెందిన దెయ్యం గౌరమ్మలను గుర్తించి మండల స్థాయి అవార్డు అందించారు. ఈవోపీఆర్డీ ఎం వెంకటేష్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రాజా శ్రీనివాస్, ఎంఆర్‌సీ ఎం రవికిరణ్, కార్యదర్శి బి శ్రీరామ్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే పెంటపాడు మండలంలో పోస్ట్‌బేసిక్ స్కూల్లో పాఠశాల విద్యార్థులకు ఎంఈవో టీవీ రామకృష్ణ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈవోపీఆర్డీ వైవీఆర్‌వి ప్రసాద్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఎం హేమంత్, ఎంఆర్‌సీ జి సతీష్‌కుమార్, స్కూల్ హెచ్‌ఎం అరుణ మాట్లాడారు.



అవార్డు గ్రహీతలకు సత్కారం

రెవెన్యూ సదస్సులు విజయవంతం చేయాలి

నరసాపురం రూరల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో ఈనెల 13న జరిగే రెవెన్యూ సదస్సుల్ని విజయవంతం చేసేలా సిబ్బంది సమష్టిగా కృషి చేయాలని తహసీల్దార్ రాజరాజేశ్వరి ఆదేశించారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, సర్వేయర్లతో సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో పెండింగ్ భూ సమస్యలు, ధాన్యం కొనుగోలు, నీటి సంఘం ఎన్నికలకు సంబంధించిన విషయాలపై చర్చించారు. ఆర్ఐ లక్ష్మినారాయణ, వీఆర్వోలు చిరంజీవి, సత్తిబాబు, శ్రీనివాస్, జయరాం తదితరులు పాల్గొన్నారు.

నాగబాబుకు విప్ నాయకర్ అభినందన

నరసాపురం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): జనసేన రాష్ట్ర నాయకుడు నాగబాబుకు మంగళవారం గన్నవరం ఎయిర్‌పోర్టులో ప్రభుత్వ విప్ నాయకర్ అభినందనలు తెలిపారు. నాగబాబుకు త్వరలో కేబినెట్‌లో చోటు కల్పిస్తున్నారన్న సమాచారంతో తీర ప్రాంతం నుంచి జనసైనికులు నాయకర్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున్న తరలివెళ్లారు. వలవల నాని, రావూరి సురేష్, గంటా కృష్ణ, మార్రాజు, జి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


రోగులకు దుప్పట్ల పంపిణీ

పాలకొల్లు అర్బన్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా యునైటెడ్ కాపు క్లబ్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పట్టణ సీఐ కె రజనీకుమార్ రోగులకు దుప్పట్లు, పండ్లు అంజేశారు. క్లబ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అధికారులు అదనంగా పనిచేస్తేనే అభివృద్ధి

ఇరగవరం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): అధికారులు అదనంగా పనిచేస్తేనే పట్టణాలు, గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ నాగ నరసింహారావు అన్నారు. తణుకు మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం జిల్లాలోని అన్ని మునిసిపల్ కమీషనర్లు, ఇతర శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా శాఖల వారీగా హాజరు, సమయ పట్టికను పరిశీలించి మాట్లాడుతూ సమయపాలన పాటించడం లేదని, టౌన్‌ప్లాన్ విభాగంలో అవకతవకలు ఉన్నాయని, సిబ్బంది సరిగా పనిచేయకపోవడం వలన ప్రభుత్వానికి ఎంతో నష్టం కలుగుతుందని అన్నారు. ఉదయం, సాయంకాలం సమయాలలో తాగునీటి సరఫరా పనితీరును పరిశీలించాలని, సచివాలయ సిబ్బంది కార్యాలయానికి దగ్గరగా నివాసం ఉండేలా చూసుకోవాలని సూచించారు.

టాలెంట్ టెస్ట్‌లో ఆశిత్ ప్రతిభ



పాలకొల్లు రూరల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో రామానుజం మాథ్స్ టాలెంట్ టెస్ట్ ఉల్లంపర్రు మాంటిస్సోరీ స్కూల్ 5వ తరగతి విద్యార్థి చల్లా ఆశిత్ ప్రథమ స్థానం సాధించినట్టు అడ్మినిస్ట్రేటర్ మద్దాల వాసు విలేకర్లకు తెలిపారు. ఆశిత్‌ను కరస్పాండెంట్, సెక్రటరీ ఎం రామ్‌ప్రసాద్, ప్రిన్సిపాల్ వసంత లక్ష్మీ, వైస్ ప్రిన్సిపాల్ ఉషాలక్ష్మీ, మాథ్స్ ఉపాధ్యాయుడు గోపాల కృష్ణ అభినందించారు.

తణుకు ఇరిగేషన్ సమస్యలపై మంత్రికి ప్రతిపాదనలు

ఇరగవరం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : తణుకు నియోజకవర్గంలో ఇరిగేషన్ సమస్యలపై నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడికి మంగళవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో ప్రతిపాదనలు అందజేసినట్టు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. సత్యవాడ మీడియం డ్రెయిన్ రూ. 9.50 కోట్లతో అభివృద్ధి, వేల్పూరు - తణుకు రోడ్డులో వెంకట్రాయపురం వద్ద జీవీ కెనాల్‌కు రూ. 4 కోట్లతో రిటైనింగ్ వాల్ ఏర్పాటు, ఇరగవరం మండలం కె.ఇల్లిందలపర్రు, కె కుముదవల్లి, పేకేరు, ఇరగవరం గ్రామాల్లోని రూ. 2.21 కోట్లతో రిటైనింగ్ వాల్స్ నిర్మాణం, వేల్పూరులోని గోస్తని కాలువ ప్రధాన డ్రెయిన్‌కు రూ. 9.40 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు అందించగా మంత్రి నిమ్మల సానుకూలంగా స్పందించారని ఆరిమిల్లి తెలిపారు.



నాణ్యమైన ఉత్పత్తులపై ఆక్వా రైతులకు అవగాహన

ఉండి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): జన్యుపరంగా అభివృద్ధిపరచిన మంచినీటి చేపలు, రొయ్యలతో ఆక్వా రైతులకు మేలు కలుగుతుందని భువనేశ్వర్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బిందు ఆర్. పిళ్లై అన్నారు. సోమవారం ఉండి మత్స్య పరిశోధన కేంద్రంలో ఆక్వా రైతులకు అవ గాహన కార్యక్రమం కేంద్రీయ మత్స్య జీవపాలన సంస్థ (సీఐఎఫ్ఏ), భువనేశ్వర్, ఆంధ్రప్రదేశ్ మత్స్య విశ్వవిద్యాలయం సంయు క్తంగా నిర్వ హించారు. డా.బిందు ముఖ్య అతిథిగా మాట్లాడుతూ దేశ మత్స్య సంపద పెంపునకు ఉపయో గపడే సీఐఎఫ్ఏ, జీఐ స్కాంపి వివరాలు తెలియజేశారు. ఏపీ మత్స్య విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు ఒ.సుధాకర్, టి.సుగుణ, కె.ధన్‌పాల్, ఎ.మాధవన్ జయంతి, రోహు చేపలపై అవగాహన కల్పించారు. కట్ల చేపలతో రైతులకు సుస్థిర ఆదాయం వస్తుందన్నారు. ఉండి మత్స్యపరిశోధన కేంద్రం ఇన్‌చార్జ్ హెడ్ డా.ఎ.చంద్రశేఖర్, డా.కె. ముర్ము, ప్రోగ్రామ్ కన్వీనరు డా.రమేశ్ రాథోడ్ తదితరులు మాట్లాడారు. శాస్త్రవేత్తలు యు.ప్రసన్నలక్ష్మి, పి.లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.



దృఢ సంకల్పంతో లక్ష్యసాధన : డీఎస్పీ శ్రీవేద

పాలకొల్లు అర్బన్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థి దశలో సమయ పాలన, దృఢ సంకల్పం ఉంటే లక్ష్యాలను సాధిం చవచ్చునని నరసాపురం డీఎస్పీ డాక్టర్ జి. శ్రీవేద అన్నారు. స్థానిక డీఎన్ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం జరిగిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శోభారాణి అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా డిఎస్‌పి శ్రీవేద మాట్లాడుతూద తాను డెంటల్ వైద్యురాలినని, గర్భిణీగా ఉన్న సమయంలో గ్రూప్ వన్ పరీక్ష రాసి, పాసయ్యానని, ఇందుకు తన కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉందన్నారు. అంతే కాకుండా తనకు కూచిపూడి, భరత నాట్యంలో కూడా ప్రవేశం ఉందని డాక్టర్ శ్రీవేద తెలిపారు. రాజోలు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాయిబాబు, నారాయణ పురం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మల, స్థానిక కోకోనట్ ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు తదితరులు మాట్లాడారు.



ధాన్యం విక్రయాలు త్వరితగతిన జరపాలి

పెనుగొండ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున త్వరితగతిన ధాన్యం విక్రయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి జెడ్. వెంకటేశ్వరరావు అన్నారు. చెరుకువాడ, పెనుగొండ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు పక్రియను పరిశీలించారు. అనంతరం కళ్లాల్లో ధాన్యం ఆరబెట్టుకున్న రైతులను కలిసి మాట్లాడారు. జిల్లా పౌర సరఫరాల మేనేజర్ టి. శివ రామ ప్రసాద్ మిల్లర్లకు తగు సూచనలు చేశారు. మండల వ్యవసాయాధికారి పి. స్పందన పాల్గొన్నారు.



కల్లాల్లో ధాన్యం ఆరబెట్టుకుంటున్న విధానాన్ని పరిశీలిస్తున్న వెంకటేశ్వరరావు

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

పాలకొల్లు అర్బన్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 15న నిర్వహిస్తున్న 2కె రన్, సేవ్ ది గర్ల్ చైల్డ్ కార్యక్రమంలో మంగళవారం ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆడపిల్లలే జాతికి సంపద అన్న అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలను తెలుగు అధ్యాపకులు ఆనందరావు, ఏఎల్ శ్రీనివాసరావు, పౌర శాస్త్ర అధ్యాపకులు బొక్కా రమాకాంత్ పర్యవేక్షణలో జరిగాయి. ప్రథమ స్థానం వనమాడి వెంకన్న, ద్వితీయ టి. లావణ్య తృతీయ స్థానంలో ఎస్.చక్రి నిలిచారు. 15న బహుమతులు అందించనున్నారు.

లిక్కర్ కేసులు పరిష్కరించండి



భీమవరం క్రైం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఎక్సైజ్ విభాగం డిసెంబరు 9న జారీ చేసిన జీవో 283, 284 ప్రకారం 10 లీటర్ల లోపు లిక్కర్ కేసుల్లో కాంపౌండ్ ఫీజు కడితే లోక్ అదాలత్‌లో రాజీ చేసుకొనే అవకాశం కల్పించినందున, భీమవరం, ఆకివీడు ఎక్సైజ్ అధికారులతో భీమవరం మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్, మూడో అదనపు జిల్లా న్యాయాధికారి ఎంఏ. సోమశేఖర్ సోమవారం సమావేశం నిర్వహించి నిందితులకు జీవోలపై అవగాహన కల్పించి కేసుల రాజీకి కృషి చేయాలని కోరారు. ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ జి. సురేష్‌బాబు పాల్గొన్నారు.



కూచిపూడి నృత్యకళాకారుడు సంతోష్‌కుమార్‌కు సత్కారం

భీమవరం టౌన్ (వీరవాసరం), డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : కొణితివాడ నరసన్న చెరువు పాలెం గ్రామానికి చెందిన కూచిపూడి నృత్య కళాకారుడు మల్లుల సంతోష్ కుమార్ కొణితివాడ హైస్కూల్లో ఆదివారం సాయంకాలం కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నౌడూర్ జంక్షన్‌లో ఫ్లాగ్ టవర్ వద్ద నిర్మాత వడ్డీ సుబ్బారావు, గ్రామ ప్రముఖులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

గణపవరం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): గర్భిణులు ప్రతీవారం తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయిం చుకోవాలని గణపవరం, పిప్పర పీహెచ్‌సీ వైద్యాధికారులు కిరణ్మయి, ప్రియాంకలు కోరారు. గణపవరం, పిప్పర పీహెచ్‌సీలో మంగళవారం గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తపరీక్షలు, బీపీ, షుగర్, హిమోగ్లోబిన్, స్కానింగ్ తదితర పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూచనలు అందించారు. సీహెచ్‌ఓలు, విల్సన్‌బాబు, వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అటకెక్కిన ఫుడ్ సేఫ్టీ తనిఖీలు

ఆకివీడు, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు లేక వ్యాపార సంస్థలు నిబంధనలు తుంగలో తొక్కుతున్నాయి. మంగళవారం స్థానిక నగర పంచాయతీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ టి.సాకేత్ సూపర్ మార్కెట్‌లో పచ్చడి సీసా కొనుగోలుకు వెళ్లగా కాలం చెల్లిన పచ్చడి సీసా, మగ్గిపోయిన అరటిపండ్లు చూసి వర్తకులను ప్రశ్నించగా సిబ్బంది లేక ఇలా జరిగిందని మళ్లీ ఇలాంటివి జరగకుండా చూస్తామని తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

భీమవరం క్రైం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందాడు. గొల్లలకోడేరుకు చెందిన కవురు మణికంఠ (21) నవంబరు 26న తన స్నేహితుడిని ఒక ఫ్యాక్టరీ నుంచి తీసుకురావడానికి కొమరాడ రోడ్డుకు వెళ్ళాడు. తిరిగి వస్తుండగా మోటార్ సైకిల్ అదుపు తప్పి రోడ్డుపై పడిపోయాడు. దీంతో తలకు తీవ్ర గాయాలు కావడంతో స్నేహితుడు భీమవరం ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. అక్కడ నుంచి ఏలూరు ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్ళగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లు టూటౌన్ ఏఎస్ఐ మోహనరావు తెలిపారు. తండ్రి వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

ధాన్యం లోడు ట్రాక్టర్ బోల్తా

పెనుమంట్ర, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : పెనుమంట్ర-జుత్తిగ రహదారిలో మంగళవారం ఉదయం ధాన్యం బస్తాలతో వెళ్తున్న ట్రాక్టర్ ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తా పడింది. డ్రైవర్ కిందకు దూకేయడంతో ప్రాణాపాయం తప్పింది. రోడ్డు గోతులతో నిండిపోవడం వల్లే ప్రమాదం ఏర్పడిందని, స్థానికులు ఆరోపిస్తున్నారు. ధాన్యం బస్తాలు మరో ట్రాక్టర్ పైకి ఎక్కించి రైస్ మిల్లుకు తరలించారు.

ఆధ్యాత్మికం



ఘనంగా కావిళ్ల ఉత్సవం

ఆకివీడు, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : షష్ఠి ఉత్సవాలు ముగిసాయి. మంగళవారం కావిడుల ఉత్సవం భక్తులు నిర్వహించారు. ఆలయం నుంచి ఇరవై ఏడుగురు భక్తులు దంపతులతో ఇరవై ఏడు రకాల సుగంధ ద్రవ్యాలతో కావిళ్లు మోసుకుంటూ స్థానిక భీమేశ్వరస్వామి, మల్లికార్జునస్వామి, వెంకటేశ్వరస్వామి, వెంకట లింగేశ్వరస్వామి, వనువులమ్మ, కన్యకాపరమేశ్వరి, అభయ అంజనేయస్వామి దేవాలయాలు తిరిగి పూజలు చేసి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయానికి వచ్చారు. అనంతరం ఆ ద్రవ్యాలతో స్వామికి అర్చకులు అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం అఖండ అన్నసమారాధన నిర్వహించారు. నిర్వహకులు నేరెళ్ళ రామకృష్ణ మన్నే పోతురాజు, మోరా జ్యోతిరెడ్డి, బొల్లా శేషుబాబు, అనిల్ తదితరులు ఉన్నారు.

ఉండి: శ్రీవల్లీ దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి 7 గంటలకు ఆలయం వద్ద సాంస్కృతిక కార్యక్రమంను ఏర్పాటుచేశారు. ఉత్సవాలు ముగింపును పురస్కరించుకుని ఈ నెల 11న ఆలయం వద్ద అఖండ అన్నసమారాధన జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఉప సర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్‌వర్మ, మంతెన సాయి లచ్చిరాజు, ముదునూరి బలరామరాజు, అయినంపూడి రామకృష్ణంరాజు, ఉద్దరాజు చిట్టిబాబు, నాని, ముదునూరి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రగా భద్రాచలం

గణపవరం: పంజావేమవరం నుంచి భద్రాచలం పాదయాత్ర చేస్తున్న భక్తులకు గణపవరం మండలం మొయ్యేరులో గ్రామస్థులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సోమవారం 100 మంది పాదయాత్రగా మొయ్యేరు చేరుకున్నారు.స్థానిక కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. మేకా శ్రీనివాసరావు, రాజేశ్వరి దంపతుల అన్నప్రసాదం వడ్డించారు. సోమవారం ఉదయం అల్పాహారం అనంతరం భక్తులు భద్రాచలం తరలివెళ్లారు.



వేడుకగా వీరభద్రుడు జాతర

అత్తిలి: ఆచంటలో వీరభద్రుడు జాతర మంగళవారం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా వీరభద్రుడు గ్రామోత్సవం గరగనృత్యాలు, సన్నాయి మేళాలతో నిర్వహించారు.

అత్తిలిలో ఎమ్మెల్సీ వంకా పూజలు

అత్తిలి: అత్తిలిలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ దంపతులు స్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు కురెళ్ళ ఉమామహేశ్వరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ బుద్దరాతి భరణి ప్రసాద్, పైబోయిన సత్యనారాయణ, మద్దాల బాపిరాజు వారిని సత్కరించారు.

ఆదర్శమూర్తికి అశ్రునివాళి



కీ॥శే॥ కలదిండి రామరాజు (ఆడిటర్) గారు
గౌరవ అధ్యక్షులు : కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, పాలకొల్లు
అధ్యక్షులు : క్షత్రియ సంక్షేమ పరిషత్ పాలకొల్లు
సెక్రటరీ & కరస్పాండెంట్ : పాలకొల్లు ఛాంబర్స్ ఎడ్యుకేషన్ సొసైటీ
జననం : 21-11-1948
మరణం : 1-12-2024

మాకు అత్యంత ఆప్తులు, శ్రేయోభిలాషి, స్నేహశీలి, ప్రముఖ ఆడిటర్ శ్రీ కలిదిండి రామరాజు గారు అకాల మృతికి చింతిస్తూ... వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ... వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ...

జి. గాంధి భగవన్ రాజు, అధ్యక్షులు, పాలకొల్లు	వి.వి. సోమరాజు, కార్యదర్శి, పాలకొల్లు	సిహెచ్. శ్రీనివాసరాజు, గౌరవ అధ్యక్షులు, హైదరాబాద్
ఆర్.సత్యనారాయణ రాజు (అజంతా) వైస్ ప్రెసిడెంట్, పాలకొల్లు	డి.గోపాల కృష్ణం రాజు, జాయింట్ సెక్రటరీ, జిన్నూరు	ఆర్. రమేష్ బాబు, ట్రెజరర్, పోడూరు
ఆర్.సత్యనారాయణ రాజు (బైరాజు) ఇ.సి.మెంబర్, చించినాడ	డా॥కె.ఎస్.పి.ఎస్.వర్మ, ఇ.సి.మెంబర్, పాలకొల్లు	ఆర్.కృష్ణం రాజు (మునసబు) ఇ.సి.మెంబర్, చించినాడ
ఆర్.శ్రీనివాస రాజు, ఇ.సి.మెంబర్, అర్ధకట్ల	కె.గణపతి రాజు, ఇ.సి.మెంబర్, వేడంగి	పి.కె.రామలింగ రాజు, ఇ.సి.మెంబర్, పోలవరం
ఎస్. మురళీ రాజు, ఇ.సి.మెంబర్, దగ్గులూరు	వై. సత్య హరిహర రాజు, ఇ.సి.మెంబర్, కొణితివాడ	పి.శ్రీనివాస రాజు, ఇ.సి.మెంబర్, నెలమూరు
జి.వి.ఎస్.ఎస్.రాజు (కేబుల్ సూరి) ఇ.సి.మెంబర్, జిన్నూరు	యం.వెంకట సుబ్బరామరాజు, ఇ.సి.మెంబర్, కలగంపూడి	పి.రామ భద్ర రాజు, ఇ.సి.మెంబర్, రావిపాడు
పి.మెహర్ ప్రసాద్ వర్మ, ఇ.సి.మెంబర్, లంకలకోడేరు	ఐ.బాల భాస్కర రాజు, ఇ.సి.మెంబర్, నాలిమేరక	ఎస్.వెంకట రామ రాజు, ఇ.సి.మెంబర్, ఆగర్రు